



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 160 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ బుధవారం 19 ఫిబ్రవరి 2025 పేజీలు : 12 వెల : 2/-


## యుద్ధం ముగిసినట్లేనా?




### ఉక్రెయిన్‌పై అమెరికా, రష్యా శాంతి చర్చలు

రష్యా : ఉక్రెయిన్ యుద్ధ అంశంపై అమెరికా, రష్యా అధికారులు సౌదీ అరేబియాలో సమావేశమయ్యారు. మంగళవారం రియాద్ లో జరిగిన సమావేశంలో రష్యా తరపున విదేశాంగ మంత్రి సెర్గీ లావ్ రోవ్, అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విదేశాంగ విధాన సలహాదారు యూరి ఉషాకోవ్ పాల్గొన్నారు. అమెరికా తరపున విదేశాంగ మంత్రి మార్కో రూబియో, జాతీయ భద్రతా సలహాదారు మైక్

మిగతా 2

## 2000 పౌండ్ల బాంబుకు ట్రంప్ మార్గం..



### హమాస్‌పై ఇజ్రాయెల్ ఆపరేషన్ మళ్లీ షురూ?

వాషింగ్టన్ : గతంలో గాజాలో విధ్వంస తీవ్రతను తగ్గించేందుకు బైడెన్ సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎత్తివేశారు. గాజాలో హమాస్ తో ఇజ్రాయెల్ యుద్ధంలో పౌరుల మరణాల సంఖ్యను తగ్గించడానికి ఇజ్రాయెల్ కు 2,000 పౌండ్ల బరువున్న

మిగతా 2

## కాగ్నిజెంట్ వర్సెస్ ఇన్ఫోసిస్..




వాషింగ్టన్ : ఏ వ్యాపారంలో అయినా.. పోటీ కామన్ అయిపోయింది. ఇది ఆరోగ్యకరమైన పోటీ అయితే ఫర్వాలేదు. కానీ .. ఒక్కొక్క సారి మాత్రం అది వివాదాలకు కూడా దారితీస్తోంది. తాజాగా రెండు ఐటీ దిగ్గజ కంపెనీల మధ్య నెలకొన్న పోటీ.. తారస్థాయికి

మిగతా 2

### వంశీతో జగన్
## ములాకత్
### పోలీసులకు సీరియస్ వార్నింగ్



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్**

మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ మోహన్ ను ఆ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ పరామర్శించారు. కిడ్నాప్ కేసులో అరెస్టు అయిన వంశీ ప్రస్తుతం విజయవాడ సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే. ములాఖత్ లో వంశీని కలిసేందుకు వెళ్లిన జగన్.. పార్టీ అన్నివిధాలుగా తోడుంటుందని భరోసా ఇచ్చారు. వంశీ భార్య పంకజశ్రీ, అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేశ్ తో

మిగతా 2

### ప్రశ్నించే గొంతు
## మూగబోయింది



3

## సనాతన ధర్మాన్ని కాపాడాలి !



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్**

సనాతనం అన్న పదం ఇపుడు ఏపీ రాజకీయాల్లో బాగా పాపులర్ అవుతోంది. ఈ పదాన్ని వాడినది గతంలో ఎంతో మంది ఉండొచ్చు కాక కానీ ఇటీవల కాలంలో వెండి తెర వేలుపు అశేష విశేష జనాభిమానం కలిగిన జనసేనాని ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ వాడారు. దాంతో అది ఎంతగానో పాపులర్ అయిపోయింది. అర్థం తెలియకున్నా చాలా మందికి అది నచ్చేస్తోంది. సనాతనం అన్న పదం గంభీరంగా ఉంది. ఇక సనాతన ధర్మం అంటూ కొద్ది నెలల క్రితం తిరుపతి వీధులలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గట్టిగానే మాట్లాడారు. అంతే కాదు, సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఉండాలని డిమాండ్ కూడా చేశారు. ఆయన వారాహీ సభ డిక్లరేషన్ గా దానిని చేశారు. ఇక ఈ సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఒకటి ఉండాలని గతంలో సాధు సంతులు కోరినా అది పెద్దగా జన బాహుళ్యంలోకి వెళ్ళలేదు ఎప్పుడైతే పవన్ కళ్యాణ్ ఈ డిమాండ్ చేశారో అది జాతీయ స్థాయిలో చర్చనీయాంశం అయింది. అంతే కాదు అప్పట్లో నేషనల్ చానల్స్ లో బిగ్ డిబేట్ గా కూడా సాగింది. దానికి ఆధ్యాత్మికవేత్తలు సాధు పరివారం మఠాధిపతులు అంతా కూడా మద్దతు కూడా ఇచ్చారు. ఇటీవల కాలంలో మహా కుంభ మేళ కు వచ్చిన కేంద్ర హోం మంత్రిని కలసిన సాధు సంతులు అంతా సనాతన ధర్మ పరిరక్షణ బోర్డుకు జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలన్న డిమాండ్ చేసేదాకా వెళ్ళారు. దీనిని మూలం ఎంతో కొంత పవన్ కళ్యాణ్ అన్నా తప్పు లేదు. ఇక సనాతనం అన్న పదం రాజకీయంగా కూడా కీలకంగా మారుతోంది. ఎవరు సనాతని ఎవరు ఆధునిక జీవి అన్న చర్చను మేధావులు లెఫ్ట్ భావజాలం ఉన్న వారు లేవనెత్తుతూ వచ్చారు. అలా రైటిస్ట్ లెఫ్టిస్టు భావజాలం మధ్య మరో మారు ఇది ఒక డిబెట్ గా మారింది. ఈ విషయం అలా ఉంచితే పవన్ కి సనాతనవాదిగా అయితే దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చింది. అంతే కాదు. ఆయన భావజాలం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి సరిపోయేలా ఉందని వ్యాఖ్యానాలు వినిపించాయి. ఇటీవల పవన్ ఆధ్యాత్మిక యాత్రను చేపట్టడం ద్వారా సనాతన ధర్మం పట్ల తనకు ఉన్న భక్తిని మరోమారు చాటుకున్నారు. కట్ చేస్తే ఇపుడు అదే సనాతనం అన్న పదం కూటమి పెద్ద ఏపీ సీఎం చంద్రబాబు నోట కూడా వినిపిస్తోంది. ఇది ఆశ్చర్యకరమైనది గానే అంతా చూస్తున్నారు. చంద్రబాబు నిన్నా మొన్నటి నాయకుడు కాదు, దాదాపుగా అర్ధ శతాబ్దం రాజకీయ అనుభవం కలిగిన నాయకుడు. ఆయన ఇంతటి సుదీర్ఘమైన రాజకీయ ప్రస్థానంలో సనాతనం అన్న మాటను అయితే వాడినట్లుగా ఎవరికీ గుర్తు అయితే లేదు. కానీ చంద్రబాబు మొదటిసారి ఈ మాట వాడారు. అది కూడా అంతర్జాతీయ దేవాలయాల సదస్సులో. ఇంతకీ అక్కడ చంద్రబాబు ఏమన్నారూ అంటే సనాతన ధర్మ పరిరక్షణలో అంతా కీలకమైన పాత్ర పోషించాలని ఆయన పిలుపు ఇచ్చారు. హిందూ సిక్కు, జైన బౌద్ధ మతాలు అన్నీ కలసి సనాతన ధర్మాన్ని కాపాడాలని బాబు

మిగతా 2

### కుంభమేళాలో
## పవన్ హారతి



**ప్రయాగరాజ్ :**

పశ్చిమ బెంగాల్ సీఎం దీదీగా అందరి చేత పిలిపించుకునే మమతా బెనర్జీకి ఏపీ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తనదైన శైలిలో ఇచ్చి పడేశారు. కుంభ మేళా కాదు మృత్యు కుంభ్ అంటూ ఆమె చేసిన కామెంట్స్ మీద బీజేపీ నేతలు ఎలా రియాక్ట్ అయ్యారో తెలియదు కానీ మిత్ర పక్షంగా ఉన్న పవన్ మాత్రం గట్టిగానే ఇచ్చేశారు. ప్రతీ వారికీ సనాతన ధర్మం మీద హిందుత్వం మీద విమర్శలు చేయడం ఈజీగా మారింది అంటూ పవన్ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఆయన మహా కుంభమేళాలో మంగళవారం కుటుంబ సమేతంగా పుణ్య స్నానాలు ఆచరించారు. అక్కడ ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆయనను జాతీయ మీడియా పలకరించింది. మహా కుంభమేళా మీద మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యల మీద ఈ సందర్భంగా పవన్ తనదైన శైలిలో కాస్తా ఘాటుగానే రియాక్ట్ అయ్యారు. ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మం మీద సులువుగా విమర్శలు చేయడాన్ని తప్పు పట్టారు. మన నాయకులతో ఇదే సమస్య అని ఆయన అసహనం వ్యక్తం చేశారు. హిందూమతాన్ని విమర్శలు చేసినంత ఈజీగా మిగిలిన వారి మీద చేయగలరా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇటువంటి వైఖరితో ఉండే నాయకులతో కష్టమే అని పవన్ అన్నారు. వీళ్ళు తాము విమర్శి స్తున్నామని మాత్రమే అనుకుంటున్నారు

మిగతా 2

## 3 కాకపోతే 30 కేసులు పెట్టుకోండి



### కొడాలిలో అదే ఫైర్

**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్**

మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత కొడాలి నాని సంచలన ప్రకటన చేశారు. ఎన్నికల్లో ఓడినంత మాత్రాన తనలో ఫైర్ తగ్గలేదని నిరూపించారు. తన సహచరులను అరెస్టు చేస్తున్నా, తాను మాత్రం ఎవరికీ తలవంచనని తేల్చిచెప్పారు. మూడు కాదు ముప్పై కేసులు పెట్టుకోండి.. లాయర్లు ఉన్నారు వారే చూసుకుంటారంటూ ధీమా వ్యక్తం చేశారు. చాలాకాలం తర్వాత కొడాలి చేసిన సంచలన వ్యాఖ్యలు సోషల్ మీడయాలో వైరల్ అవుతున్నాయి. మాజీ మంత్రి కొడాలి నాని తగ్గేదేలే అంటున్నారు. తన సన్నిహిత మిత్రుడు గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్టు తర్వాత కొడాలి భయపడుతున్నా

మిగతా 2

## ఇక, జనసేన డైరీ.. ఓపెన్.. !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఇప్పటి వరకు రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తోందని, రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోం దని.. వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. గగ్గోలు కూడా పెడుతున్నారు. అరెస్టులు, కేసులు.. జైళ్లు.. బెయిళ్లతో వైసీపీ నాయకులు తీరికలేకుండా ఉన్నారు. తరచుగా రెడ్ బుక్‌పై అక్కసు వెళ్లగక్కుతూనే ఉన్నారు. ఇలాంటి సమయంలో తాజాగా జనసేన కూడా డైరీ ఓపెన్ చేసేందుకు రెడీ అయింది. జనసేన నాయకులను వేధించిన వైసీపీవారిపై చర్యలు తీసుకునే సమయం వచ్చిందని తాజాగా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. దీంతో ఇక, రెడ్ బుక్‌తో పాటు జనసేన డైరీ ఓపెన్ అవుతుందన్న చర్చకు అవకాశం వచ్చింది. తాజాగా గుంటూరులో మాట్లాడిన నాదెండ్ల.. వైసీపీ హయాంలో తమ పార్టీ నాయకులను వేధించిన వారిని వదిలి పెట్టేది లేదన్నారు. వారిపై కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తామని చెప్పారు. దీంతో ఇప్పుడు జనసేన నాయకులు తమను వేధించిన వారి వివరాలను వెలికి తీస్తున్నారు. నిజానికి గతంలో వైసీపీ నాయకులు, జనసేన నాయకులు కూడా కలిసి పని చేసుకున్నారనే వాదన ఉంది. టీడీపీ ని మాత్రమే వైసీపీ ప్రధాన ప్రత్యర్థిగా భావించింది. దీంతో ఆ పార్టీనాయకులపైనే ఎక్కువగా వేధింపులు.. కేసులు నమోదయ్యాయనేది పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జనసేన విషయంలో కేవలం

మిగతా 2

## నాగబాబు కోసం బీజేపీ త్యాగం ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

బీజేపీ ఏపీ రాజకీయాల్లో కీలకమైన పాత్ర పోషిస్తోంది అన్నది తెలిసిందే. బీజేపీకి ఉన్న సీట్లు ఎనిమిది మాత్రమే. కానీ బీజేపీ జాతీయ స్థాయిలో అధికారంలో ఉంది. అంతే కాదు ఆ పార్టీ వరుసగా దేశంలోని అన్ని రాష్ట్రాలను గెలుచుకుంటూ అత్యంత బలమైన పొజిషన్ లో ఉంది. దాంతో కూటమిలో బీజేపీ మాట చెల్లుబాటు అవుతోంది అని అంటున్నారు. ఇదిలా ఉంటే ఏపీలో ఒక రాజ్యసభ సీటు ఖాళీ అయింది. గత నెలలో వైసీపీ ఎంపీ వి విజయసాయిరెడ్డి రాజీనామా చేశారు. ఆయన రాజీనామా చేయడం వెనక బీజేపీ పెద్దలు ఉన్నారని ప్రచారం సాగింది. పైగా రాజ్యసభలో బీజేపీకి ఎంపీల అవసరం ఉంది. దాంతో బలం పెంచుకోవాలని బీజేపీ చూస్తోంది. ఈ విధమైన

మిగతా 2

## పవన్ తో జగన్ రాజీ?



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్**

వైసీపీ అధినేత టార్గెట్ మారిందా? పవన్ ను ఎక్కువగా టార్గెట్ చేయడమే ఎన్నికల్లో నష్టం చేసిందని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తున్న కారణంగానే ఆయన తన టార్గెట్ ను సవరించారా? అనే ప్రశ్న తలెత్తుతోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు జనసేనాని పవన్ లక్ష్యంగా మాటల తూటాలు పేల్చిన జగన్.. తాజాగా తన వైఖరి మార్చుకున్నారా? అని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ పై విమర్శలు తగ్గించి, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పైనే తన మొత్తం ఫోకస్ చేయడంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. పవన్‌ను

మిగతా 2

## కమలం దిశగా.. 'పోతిన' అడుగులు.. !



విజయవాడ రాజకీయాల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయా? కీలక నాయకులు బీజేపీ వైపు చూస్తు న్నారా? అంటే.. ఔననే అంటున్నారు పరిశీలకులు. ఈ క్రమంలో విజయవాడ వెస్ట్ నియోజకవర్గానికి చెందిన పోతిన మహేష్.. త్వరలోనే బీజేపీ గూటికి చేరడం ఖాయంగా మారిందని ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావించిన మాజీ జనసేన నాయకుడు పోతిన మహేష్‌కు టికెట్ దక్కలేదు. దీంతో ఆయన జనసేన నుంచి బయటకు వచ్చి.. వైసీపీకి జై కొట్టారు. అయితే.. అప్పటికే వైసీపీలోనూ.. టికెట్ కేటాయింపులు పూర్తయ్యాయి. దీంతో ప్రచారానికి మాత్రమే పోతిన పరిమితమయ్యారు. అయితే.. ఇక్కడ కూడా వైసీపీ పరా[illegible] ఆ

మిగతా 2

## పురందేశ్వరికి ఢిల్లీ పిలుపు



ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమిలోని మూడు పార్టీలు కొత్త వ్యూహాలతో ముందుకు వెళ్తున్నాయి. రాజకీయంగా బలోపేతం కావటానికి ఇదే సరైన సమయంగా బీజేపీ తో పాటుగా జనసేన భావిస్తోంది. ఇందు కోసం బీజేపీ అధినాయకత్వం ఏపీ పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. పార్టీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. రాష్ట్రంలో పార్టీ నాయకత్వ మార్పుకు రంగం సిద్ధమైంది. అదే సమయంలో కీలక బాధ్యతలు అప్పగించేందుకు పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**ఏపీ పై ఢిల్లీ ఫోకస్ :** ఏపీలో తమ పార్టీ బలం పెంచుకునేందుకు బీజేపీ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. కూటమిలో కొనసాగుతూనే.. పార్టీని క్షేత్ర స్థాయిలో సంస్థాగతంగా బలోపేతం చేయాలని

మిగతా 2

### గల్ఫ్ దేశాలు వెళ్ళే
## వారికి గుడ్ న్యూస్



3

## 'కదిలే' కష్టజీవులకు సీబీఎన్ భరోసా!



**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :**

కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి నడియాడే తిరుమల క్షేత్రం ప్రపంచ ప్రసిద్ధిగాంచింది అని తెలిసిందే. స్వామివారిని దర్శించుకునేందుకు ప్రతీ రోజూ లక్షలాది హిందూ భక్తులు దేశ నలుమూలల నుంచి వస్తుంటారు. కోరిన కోర్కెలు తీర్చే వెంకన్నను దర్శించుకునేందుకు భక్తులు ఎన్ని కష్టాలైన పడుతుంటారు. తిరుమల కొండ ఎక్కితే చాలు తమ కష్టాలు కడతేరిపోతాయని భావిస్తారు. తిరుమల కొండపై ఎటు చూసినా భక్తపారవశ్యం పొంగిపొర్లుతుంది. అక్కడ గడిపే సమయం కలకాలం గుర్తుండిపోతుంది. స్వామివారి సేవలో తరించడానికి భక్తజీవులు తహతహలాడుతుంటారు. స్వామివారిని కాలినడకన

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## ఎవరికి లాభం

'మా ఇంటికొస్తే ఏం తెస్తావ్? మీ ఇంటికొస్తే ఏమిస్తావ్?' అన్న చందంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరించగా, మన ప్రధాని పొగడ్తలు, ఆలింగనాలు, షేక్ హ్యాండ్‌లతో ఉబ్బితబ్బిబ్బయి లొంగిపోయినట్లుంది. పరస్పర సుంకాల విషయంలో గాని, సరైన పత్రాలు లేకుండా అమెరికాలో నివసిస్తున్న భారతీయుల పట్ల అమానుషంగా వ్యవహరించే తీరులో గానీ, హెచ్1 బి వీసాల విషయంలో గానీఔ%. ఎందులోనూ అమెరికాను మన దేశ ప్రయోజనాలకు అనుగుణంగా ఒప్పించలేకపోయారు. పనికిరాని చెత్త విమానాలుగా ట్రంప్ అనుంగు మిత్రుడు మస్క్ ఏడాది క్రితం అభివర్ణించిన ఎఫ్ 35 యుద్ధ విమానాలను, మరింత ఎక్కువగా డిఫెన్స్ పరికరాలను, చమురు, సహజ వాయువును కొనుగోలు చేస్తామని, అమెరికా వాణిజ్య లోటును తగ్గిస్తామని ఒప్పందం చేసుకుని వచ్చారు. 'మోడీ నాకంటే చాలా గట్టిగా, మెరుగ్గా బేరమాడగలరు. ఆయనతో పోటీ కూడా పడలేను' అంటూ ట్రంప్ ప్రస్తుతించారు. నిజంగా ఎవరు బాగా బేరమాడారు? మోడీ అమెరికా చేరడానికి ముందే అదానీకి శిక్ష పడకుండా అక్కడి చట్టాన్ని ట్రంప్ రద్దు చేసి, మోదం కలిగించారు. పరస్పర సుంకాలు (రెసిప్రోకల్ టారిఫ్స్) ఫైలుపై ట్రంప్ సంతకం చేశారు. భారత్‌సహా ఏ దేశానికీ ఈ విషయంలో మినహాయింపు ఉండదని ప్రకటించారు. ఆ విషయాన్ని మోడీ ముందే కుండబద్దలు గొట్టారు. ప్రపంచ వాణిజ్యంలో అభివృద్ధి చెందిన దేశాలు, వర్ధమాన దేశాల మధ్య పన్నుల్లో తేడాలు ఉంటాయి. అలా చేయకపోతే వర్ధమాన దేశాలు తీవ్రంగా నష్టపోతాయి. మోడీ అమెరికా పర్యటనకు ముందే హడావిడిగా హార్లే డేవిడ్‌సన్ బైకులు, టెస్లా కార్లపై సుంకాలను భారీగా తగ్గించినాఔ% అణు ప్రమాదాలు జరిగితే విదేశీ సంస్థలు కాకుండా కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందంటూ పార్లమెంట్‌లో ప్రకటించి, సాగిలపడి అగ్రరాజ్యానికి సంతృప్తి కలిగించారు. ఆ విధంగా ట్రంప్ తన దేశ బహుళజాతి కంపెనీలకు, మోడీ తన అనుంగు మిత్రునికి ప్రయోజనాలు నెరవేర్చారు. సరైన ధ్రువపత్రాలు లేకుండా అమెరికాలో నివసిస్తున్న వారి పట్ల ట్రంప్ ప్రభుత్వ అమానుషత్వంపై ప్రపంచమంతా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ వలసదారులంతా ఇన్నాళ్లూఔ% అతి తక్కువ వేతనాలతో అమెరికా ఆర్థిక వ్యవస్థ మెరుగవడంలో కీలక పాత్ర వహించిన వారే కదా! బందిపోట్లు, కరడుగట్టిన నేరస్తుల పట్ల వ్యవహరించినట్లుగా కాళ్లకు చేతులకు బేడీలు వేసి, అన్నపానీయాలు లేకుండా, యుద్ధ విమానాల్లో పంపించడం పట్ల చిన్న దేశాలు సైతం తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేసినాఔ%నిరసన తెలిపే ధైర్యం కూడా భారత ప్రధాని చేయలేదు. అనుమతి లేకుండా ఉంటున్న వలసదారులను పంపేటప్పుడు ఆయా దేశాలకు తెలియజేయాలని, ఆ దేశాల అనుమతితోనే పంపించాలని సుప్రీంకోర్టులోనూ, పార్లమెంట్‌లోనూ చెప్పిన విధానాన్నయినాఔ% అమలు చేయాలన్న స్పృహ కనిపించలేదు. హెచ్1బి వీసాలపై ఇండియాకు ఇబ్బందేమీ ఉండదన్న భరోసా కూడా తీసుకోలేకపోయారు. ఇక చౌకగా, ఇరాన్, రష్యాల నుంచి మన కరెన్సీలో కొనుగోలు చేస్తున్న చమురు, గ్యాస్ కొనుగోళ్లను బాగా తగ్గించుకుని, అమెరికా నుంచి అత్యధికంగా, ఎక్కువ ధరకు డాలర్లలో కొనుగోలు చేయడం వల్ల భారత్‌కు తీవ్రమైన నష్టం. ట్రంప్ గెలిచినప్పటి నుంచి డాలర్లు మన దేశం నుంచి తరలిపోతుండగా, రూపాయి ఎన్నడూ లేనంతగా క్షీణిస్తున్న నేపథ్యంలో డాలర్లలో వాణిజ్యం వల్ల లాభమేమిటి? ఎఫ్ 35 యుద్ధ విమానాలు అమెరికా నుంచి కొనుగోలు చేసేందుకు, డిఫెన్స్ వాణిజ్యాన్ని పెంచుకునేందుకు మరో ఒప్పందం. ఈ విమానాలు మనకమ్మిన అమెరికాఔ%అంతకు ముందు ఎఫ్ 16 విమానాలను పాకిస్థాన్‌కు సైతం విక్రయించింది కదా! సరిహద్దు సమస్యలో సాయం చేస్తామంటున్నారుఔ%పూర్వపు స్థాయిలో సంబంధాలు మెరుగుపరుచుకుంటున్న చైనా, భారత్‌లు మధ్య తంపులు పెట్టకుండా ఉంటే చాలు! ట్రంప్‌తో భేటీలో సంకెళ్లతో మోడీ ఉన్నట్టు కార్టూన్ వేసిన తమిళ వెబ్‌సైట్ 'వికటన్'ను బ్లాక్ చేశారు. విమర్శను అణచివేయడం మితవాద శక్తుల ప్రధాన లక్షణం. మొత్తంగా చూస్తే ప్రధాని మోడీ అమెరికా పర్యటన భారత్‌కు నష్టదాయకంగానూ, అగ్రరాజ్యానికి లాభకరంగానూ సాగిందన్నది నిర్వివాదాంశం. వ్యూహాత్మక భాగస్వామ్యం పేరిట అమెరికాకు జూనియర్ భాగస్వామిగా భారత్‌ను మార్చే ఈ విధానాలను దేశ ప్రజలు నిరసించడం అవశ్యం.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## యుద్ధం ముగిసినట్లేనా?

వాల్జ్, డొనాల్డ్ ట్రంప్ పశ్చిమాసియా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్ కాఫ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఉక్రెయిన్ ను ఆహ్వానించకపోవడం గమనార్హం. దీనిపై యూరప్ ఆందోళన వ్యక్తం చేసింది. ఉక్రెయిన్ పై రష్యా దాడి జరిగిన మూడేళ్ల అనంతరం సౌదీ అరేబియాలో ఈ సమావేశం జరుగుతోంది. ఈ శాంతి ఒప్పందంలో అమెరికా పాత్ర కీలకం అని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఇటీవల జరిగిన ఫోన్ సంభాషణ తర్వాత అమెరికా విదేశాంగ శాఖ, రష్యా అధికారుల మధ్య ఈ చర్చలు జరుగుతున్నాయి. ఉక్రెయిన్ పై శాంతి చర్చలు వెంటనే ప్రారంభించాలని ఇరువురు నాయకులు ఫోన్ లో అంగీకరించారు. ఈ క్రమంలోనే ఈ కీలక భేటీ జరుగుతోంది. ఈ సమావేశంలో రష్యా, అమెరికా దేశాల మధ్య సౌదీ మధ్యవర్తి పాత్రను పోషిస్తోంది. ఉక్రెయిన్ ఈ సమావేశంలో పాల్గొనకపోతే ఫలితాన్ని తమ దేశం అంగీకరించదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సోమవారం పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్ కూడా ఈ చర్చలలో పాల్గొనలేదు. యూరోపియన్ యూనియన్ నాయకులు దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. శాంతి చర్చలలో వారు పాల్గొనవలసిన అవసరం గురించి చెప్పారు. న్యాయమైన, శాశ్వత శాంతి కోసం వారి ఉనికి అవసరమని పేర్కొన్నారు. ఉక్రెయిన్, రష్యా మధ్య శాశ్వత శాంతికి అమెరికా భద్రతా హామీ అవసరమని బ్రిటీష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ తన ప్రకటనలో పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత రష్యాను ఒంటరి చేసే అమెరికా విధానంలో మార్పు వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ సమావేశం ఎంతో ముఖ్యమైంది. రష్యా ఉక్రెయిన్ పై దాడి చేసిన తర్వాత మొదటిసారి అమెరికా ఉక్రెయిన్ ను ఒంటరి చేయడానికి ప్రయత్నిస్తోంది.

## 2000 పౌండ్ల బాంబుకు ట్రంప్ మార్గం..

బాంబులను పంపడంపై గతంలో జో బైడెన్ నిషేధం ప్రకటించారు. కానీ ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇజ్రాయెల్ కు 2,000 పౌండ్ల బాంబులను సరఫరా చేయడం ప్రారంభించారు. ఈ బాంబులు అమెరికా నుంచి ఇజ్రాయెల్ లోని అష్డోడ్ ఓడరేవుకు చేరుకున్నాయి. వీటిని పెద్ద ట్రక్కుల్లో సైనిక విమానాశ్రయాలకు తీసుకెళ్లారు. ఈ చర్య ఇజ్రాయెల్ సైనిక బలాన్ని పెంచడంలో సహాయపడుతుంది. హిజ్బుల్లా, హమాస్ స్థావరాలను నాశనం చేయడానికి ఇజ్రాయెల్ ఎక్కువగా రెండు ఆయుధాలను ఉపయోగించింది. అవి ఏంటంటే.. ఎంకే-84 బాంబు, హెల్ఫైర్ క్షిపణి.అమెరికా ఈ రెండింటిని తయారు చేస్తోంది. ఇజ్రాయెల్ అమెరికాతో ఉన్న స్నేహం నేపథ్యంలో అగ్రరాజ్యం ఈ ఒప్పందం చేసుకుంది. ఈ ఎంకే-84 బాంబును ఎయిర్ బ్లాస్ట్ మోడ్ లోకి మార్చవచ్చు. ఈ బాంబులను బంకర్ బస్టర్లు అని కూడా పిలుస్తారు. ఈ బాంబు ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన అణ్వాయుధేతర ఆయుధంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే ఈ బాంబును గాలిలో కూడా పేల్చవచ్చు. అంటే ఫార్ములా అణుబాంబు లాంటిది కానీ దానికి సాంప్రదాయ పేలుడు పదార్థాలు జోడించబడ్డాయి. లక్ష్యానికి కొంచెం పైన గాలిలో బాంబు పేలడం వల్ల ఎక్కువ నష్టం జరుగుతుంది. గత ఒక సంవత్సరంలోనే అమెరికా ఇజ్రాయెల్ కు 14,100 ఎంకే-84 బాంబులను అందించింది. 1800 డెలివరీ ఇంకా పెండింగ్ లో ఉంది. ఈ బాంబుతో మొదటి దాడి 2023 అక్టోబర్ 9న గాజాలోని జబాలియాలో జరిగింది. 12.7 అడుగుల పొడవు, 18 అంగుళాల వ్యాసం కలిగిన ఈ బాంబు అనేక రూపాలను కలిగి ఉంది. బరువు, సామర్థ్యాన్ని బట్టి బాంబుల పేరు మారుతుంది. అక్టోబర్ 7, 2023 దాడి తర్వాత మూడు వారాల పాటు ఇజ్రాయెల్ గాజా, లెబనాన్ లపై కలిపి ప్రతి వారం 6,000 బాంబులను జారవిడిచింది. వాటిలో ఎక్కువ భాగం ఎంకే-84 బాంబులే అధికంగా ఉన్నాయి. ఇజ్రాయెల్ కు అత్యధికంగా ఆయుధాలను అమెరికా సరఫరా చేస్తోంది. గత ఏడాది కాలంలో ఇజ్రాయెల్ అమెరికాతో 100కి పైగా ఆయుధ ఒప్పందాలను చేసుకుంది. అంటే ప్రతి 36 గంటలకు ఒక ఆయుధ ఒప్పందం జరిగినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ ఎక్కువగా అమెరికాలో తయారైన ఆయుధాలను ఉపయోగిస్తోంది. ఎఫ్-35, ఎఫ్-16, ఎఫ్-15 యుద్ధ విమానాలు.. ఎంకే-84, ఎంకే-83, ఎంకే-82, జేడీఎఎం బాంబులు, హెల్ఫైర్ క్షిపణులను ఇజ్రాయెల్ ఉపయోగిస్తోంది.

## కాగ్నిజెంట్ వర్సెస్ ఇన్ఫోసిస్..

చేరుకుంది. వీటిలో ఒకటి ప్రముఖ దిగ్గజ వ్యాపారి నారాయణమూర్తికి చెంది న ఇన్ఫోసిస్ కాగా.. మరొకటి అమెరికాకు చెందిన కాగ్నిజెంట్. ఈ రెండు సంస్థల మధ్య వ్యాపారంలో పోటీ పెరుగుతోంది. ఈ క్రమంలోనే కాగ్నిజెంట్-ఇన్ఫోసిస్ మధ్య పలు కేసులు కూడా నమోదయ్యాయి. ఇవి కోర్టుల వరకు కూడా వెళ్లాయి. తాజాగా.. అంతర్జాతీయ టెక్ దిగ్గజం కాగ్నిజెంట్.. ఇన్ఫోసిస్‌పైన పెద్ద ఎత్తున విమర్శలు చేసింది. తమ ట్రైజెట్టో నుంచి వాణిజ్య, వ్యాపార రహస్యాలను ఇన్ఫోసిస్ చౌర్యం చేసినట్లు విమర్శలు చేసింది. అంతేకాదు.. నాన్ డిస్‌క్లోజర్ అండ్ యాక్సిస్ అగ్రిమెంట్%-% ద్వారా ట్రైజెట్టో వాణిజ్య రహస్యాల్ని దుర్వినియోగం చేసినట్టు ఆరోపించింది. ఈ క్రమంలో ఇన్ఫోసిస్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడినట్టు కాగ్నిజెంట్ ఆరోపించడం గమనార్హం. అయితే.. ఈ వ్యవహారం వెలుగు చూసిన తర్వాత.. ఆడిట్ చేసేందుకు ఇన్ఫోసిస్ నిరాకరించిందని కాగ్నిజెంట్ తెలిపింది. వాస్తవానికి ఇన్ఫోసిస్‌పై కాగ్నిజెంట్ గత ఆగస్టులోనే అమెరికా కోర్టులో దావా వేసింది. కానీ.. ఈ ఆరోపణలను ఇన్ఫోసిస్.. తోసిపుచ్చింది.

## వంశీతో జగన్ ములాకత్

కలిసి జైలు లోపలికి వెళ్లిన జగన్ వంశీని ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ సీఎం జగన్ పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొందరు పోలీసులు కూటమి నేతల తొత్తులుగా పనిచేస్తున్నారని జగన్ ఆరోపించారు. "పోలీసులు తమ టోపీపై ఉన్న సింహాలకు సెల్యూట్ కొట్టండి. టీడీపీ నేతలకు సెల్యూట్ కొట్టి, వారి చెప్పినట్లు పనిచేస్తూ జనాలకు అన్యాయం చేస్తే బాగోదు. రేపు మళ్లీ అధికారంలోకి వస్తాం. అన్యాయం చేసిన ఈ అధికారులు, నాయకులందరినీ బట్టలు ఊడదీసి నిలబెడతాం" అంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఎవరినీ వదిలిపెట్టం, రిటైరైనా, సప్త సముద్రాల అవతల ఉన్నా తీసుకువస్తాం అంటూ హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆరోపించిన జగన్.. వంశీని అరెస్టు చేసి తీరు దారుణమంటూ ఖండించారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి జరిగిందని ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్ కేసును ఉపసంహరించుకున్నా, పోలీసులు తప్పుడు కేసు పెట్టారని ఆరోపించారు. టీడీపీ నేత పట్టాభి రెచ్చగొట్టడం వల్లే గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి జరిగిందని గుర్తు చేశారు. ఈ కేసులో తొలుత వంశీ పేరు ఎక్కడా లేదు. దాడి ఘటనలో వంశీ లేరు. వంశీని 71వ నిందితుడిగా ఎఫ్ఐఆర్లో చేర్చారు. ఘటన జరిగినప్పుడు అక్కడి నుంచి వెళ్లిపోయానని సత్యవర్ధన్ చెప్పాడు. సత్యవర్ధన్ ను తీసుకెళ్లి తెల్లకాగితంపై సంతకం చేయించుకున్నారని మాజీ సీఎం జగన్ ఆరోపించారు. ఇక ఈ విషయంలో సంచలన విషయాన్ని బయటపెడతామని వైసీపీ తన ట్విటర్ ఖాతాలో ప్రకటించింది. ఈ రోజు రాత్రి 7 గంటలకు గన్నవరం కేసుకు సంబంధించిన నిజాన్ని బయటపెట్టబోతున్నాం, అతిపెద్ద రహస్యం బయటపడనుంది అంటూ వైసీపీ ట్వీట్ చేసింది. కాగా, వంశీతో జగన్ ములాఖత్ కు సంబంధించి వైసీపీ నేతలు, మాజీ మంత్రులు పేర్ని నాని, కొడాలి నానికి పోలీసులు ఝలక్ ఇచ్చారు. జగన్ తోపాటు వీరిద్దరూ కూడా ఈ రోజు ములాఖత్ లో వంశీని కలుస్తారని ఒక రోజు ముందుగానే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే ఆ ఇద్దరినీ ఈ రోజు జైలు అధికారులు అనుమతించలేదు. మాజీ సీఎం జగన్ తోపాటు వంశీ సతీమణి పంకజశ్రీ, మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేశ్ బాబును మాత్రమే అనుమతించారు. మరోవైపు సబ్ జైలు వద్దకు జగన్ రావడంతో ఆయనను చూసేందుకు వైసీపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఇక బందోబస్తు చర్యల్లో భాగంగా జైలు వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు.

## సనాతన ధర్మాన్ని కాపాడాలి !

కోరారు. తిరుపతిలో జరిగిన ప్రపంచ దేవాలయాల సదస్సుకు బాబు ముఖ్య అతిథిగా హాజరై కీలక ఉపన్యాసం చేశారు. ఆయన దేవాలయాల ప్రాశస్త్యం గురించి కూడా గట్టిగా చాటారు దేశంలో ఉన్న దేవాలయాలు మన ఆస్తి మన అస్తిత్వం అని కూడా ఆయన గొప్పగా చెప్పారు. అంతే కాదు సనాతన ధర్మానికి అవి నిదర్శనం అని చెబుతూనే వాటికి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని అన్నారు. బాబు ఈ విధంగా సనాతన ధర్మం గురించి బలంగా చెప్పడం మీదనే చర్చ సాగుతోంది. చంద్రబాబు నోట ఈ మాట రావడం కూడా చర్చనీయాంశం అవుతోంది. సనాతన ధర్మ పరిరక్షణ అంటూ పవన్ ఎలుగెత్తి చాటిన తరువాత ఆయనకు హిందూ సమాజంలో ఎనలేని గౌరవం దక్కుతోంది. పవన్ ని హిందూ జన బాంధవుడిగా చూసే వారు అధికమవుతున్నారు. దేశంలో హిందూత్వ కార్డుతో బీజేపీ ఎంతటి విజయాలు సాధ్తోందో అందరికీ తెలిసిందే. చంద్రబాబు కూడా సనాతన ధర్మ పరిరక్షణ కోసం మాట్లాడడం ద్వారా దేశంలో అతి పెద్ద సమూహంగా ఉన్న హిందూ సమాజంలో తన ప్రతిష్టను ఇంతకు ఇంతా పెంచుకోవాలని చూస్తున్నారా అన్న చర్చ అయితే సాగుతోంది. అదే సమయంలో కూటమి మిత్రుడు పవన్ తో పోటీ పడుతున్నారా అన్న డిస్కషన్ కూడా సాగుతోంది.

## పవన్ హారతి

తప్ప కోట్లాది మంది మనోభావాలను దెబ్బ తీస్తున్నామని గుర్తించడం లేదని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. అది ఎప్పటికీ వారు తెలుసుకోరు అని పవన్ అన్నారు. మహా కుంభమేళ గత నలభై రోజులుగా సాగుతోంది. ఇది అతి పెద్ద ప్రపంచ వేడుక కోట్లాది మంది భక్తులు రోజూ వస్తున్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వానికైనా ఇది బిగ్ టాస్క్ అని ఆయన అన్నారు. ఉత్తరప్రదేశ్ అని కాదు పశ్చిమ బెంగాల్ లో అయినా ఇది పెను సవాల్ గానే ఉంటుందని పవన్ అన్నారు. కేవలం మహా కుంభమేళాకే కాదు రాజకీయ పార్టీలు నిర్వహించే కార్యక్రమాలలో సైతం జనాలను అదుపు చేయడం ఎవరికైనా కష్టమే అని పవన్ వ్యాఖ్యానించారు. ఆ మధ్య తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనను ఆయన ప్రస్తావిస్తూ ఇక్కడ ఎవరినీ తప్పుపట్టలేమని అన్నారు. అయినా సరే మహా కుంభమేళాను యూపీ ప్రభుత్వం చాలా సమర్థంగా నిర్వహిస్తోందని ఆయన సీఎం యోగీ ఆదిత్యనాథ్ కి కితాబు ఇచ్చారు. ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఇటువంటి ఘటనలు జరగడం బాధాకరమని అన్నారు. ఇలాంటివి జరగకూడదని అంతా కోరుకోవాలని ఆయన అన్నారు. రాజకీయంగా ఎంతో అనుభవం కలిగిన నేతలకు తాను చెబుతున్నది ఒక్కటే అని పవన్ అన్నారు. ఈ తరహా ఆరోపణలు విమర్శలు మళ్ళీ చేయవద్దు అని కాస్తా కటువుగానే మమతకు చెప్పాల్సింది చెప్పేశారు. నిజంగా పవన్ ఇచ్చిన ఈ స్టేట్మెంట్ ఈ రోజు మమతకు నిన్న కుంభమేళాని విమర్శించిన లాలూ యాదవ్ లాంటి వారికి సరైన మాస్టర్ స్ట్రోక్ అని అంటున్నారు. పవన్ సహేతుకంగానే మాట్లాడారు. ఆయన చాలా ఆలోచనాత్మకంగానే చెప్పారు. కొన్ని ప్రశ్నలను కూడా ఈ తరహా విమర్శలు చేసే నేతలకు పంపించారు.

## 3 కాకపోతే 30 కేసులు పెట్టుకోండి

రనే ప్రచారాన్ని కొట్టిపడేశారు. నెక్స్ట్ కొడాలి అరెస్టు అంటూ అధికార పార్టీ నేతలు చేస్తున్న ప్రకటనలకు బెదిరిపోనని చెప్పారు. తాను గతంలో పెద్దగా కనిపించకపోవడానికి కారణం కూడా ఆయన తెలిపారు. విజయవాడ సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పరామర్శించేందుకు మాజీ సీఎం జగన్ తోపాటు కొడాలి కూడా వచ్చారు. అయితే కొడాలిని జైలు అధికారులు అనుమతించకపోవడంతో బయటే ఉండిపోయారు. చాలా కాలం తర్వాత కొడాలి కనిపించడంతో మీడియా ఆయనపై ఫోకస్ చేసింది. ఓ మహిళా మీడియా ప్రతినిధి ఇదే విషయమై కొడాలని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓడిన తర్వాత కనిపించడం మానేశారంటూ అడిగే సరికి కొడాలి తన సహజ ధోరణిలో సమాధానమిచ్చారు. తన ఉద్యోగం పీకేశాక బయటకు వచ్చి ఏంచేస్తానంటూ వివరణ ఇచ్చారు. మీ ఉద్యోగం లేకపోతే ఇలా మైకులు పట్టుకుని తిరుగుతారా? అంటూ ఎదురుప్రశ్న వేశారు. అంతేకాకుండా చంద్రబాబు, ఏబీఎన్ రాధాక్రిష్ణ, టీవీ 5 నాయడులకు రోజూ వచ్చి కనిపించాలా? అంటూ నిలదీశారు. ఇక మంత్రి లోకేశ్ రెడ్ బుక్ పైనా కొడాలి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెడ్ బుక్కులు, బ్లూ బుక్కులు నన్నేమీ చేయలేవన్నారు. మీపై మూడు కేసులు నమోదయ్యాయి కదా? అంటే మూడు కాదు ముప్పై కేసులైనా పెట్టుకోమని సవాల్ విసిరారు. ఇక వల్లభనేని వంశీ అరెస్టు చిన్న విషయంగా ఆయన తేల్చిచెప్పారు. మొత్తానికి కొడాలి భయపడుతున్నారంటూ ఇన్నాళ్లు జరుగుతున్న ప్రచారానికి ఆయన ఈ రోజు స్పష్టమైన సమాధానం చెప్పినట్లైంది. ఎవరిని అరెస్టు చేసినా ఫర్వాలేదని తాము మళ్లీ అధికారంలోకి వచ్చాక అట్టుకు అట్టున్నర, రెండు, మూడు తిరిగి చెల్లిస్తామని వార్నింగ్ ఇచ్చారు. తమ పార్టీ అధినేత జగన్ ను మళ్లీ సీఎం చేయడమే తమ టార్గెట్ అని కొడాలి తెలిపారు. వంశీ అరెస్టు తర్వాత కొడాలి అరెస్టు అనే ప్రచారం నడుమ మాజీ మంత్రి వ్యాఖ్యలు సోషల్ మీడియాను ఆకర్షించాయి. సుమారు 9 నెలల తర్వాత కొడాలి యాగ్రసివ్ గా మాట్లాడటం వైసీపీ కార్యకర్తలు, ఆయన అభిమానులకు ధైర్యం వచ్చిందని అంటున్నారు. ఇక కొడాలి వ్యాఖ్యలపై టీడీపీ ఎలా స్పందిస్తునేది ఆసక్తికరంగా మారింది.

## పవన్ తో జగన్ రాజీ?

ఎక్కువగా టార్గెట్ చేయడమే ఎన్నికల్లో నష్టం చేసిందని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తున్న కారణంగానే ఆయన తన టార్గెట్ ను సవరించారా? అనే ప్రశ్న తలెత్తుతోంది. మాజీ ముఖ్యమంత్రి జగన్ తన రాజకీయ వ్యూహాన్ని సవరించుకున్నట్లు కనిపిస్తుంది. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత క్రమంగా పార్టీ పరిస్థితిని విశ్లేషించుకుంటున్న జగన్.. ప్రత్యర్థుల రాజకీయ వ్యూహాలను జాగ్రత్తగా గమనిస్తున్నారని చెబుతున్నారు. ఎన్నికలకు ముందు ఎక్కువగా జనసేనాని పవన్ కల్యాణ్ ను టార్గెట్ చేసేవారు జగన్. పవన్ ను ఒంటరిని చేయడం లేదా పవన్ రాజకీయ ఎత్తుగడలను చిత్తు చేస్తే చాలు తన అధికారం పదిలం అనే భావన జగన్ లో కనిపించేదని పరిశీలకులు చెబుతున్నారు. అందుకే ఎప్పుడు ఎక్కడికి వెళ్లినా దత్తపుత్రుడు అంటూ పవన్ పై విమర్శల వర్షం కురిపించేవారు. చంద్రబాబుతో పవన్ చేతులు కలిపి కుట్రలు చేస్తున్నారని ఆరోపించేవారు. అయితే పవన్ విషయంలో శ్రుతి మించిన ఆరోపణలు చేయడం, వైసీపీ సోషల్ మీడియా కూడా జనసేనానినే లక్ష్యం చేసుకోవడం వల్ల జగన్ గన్ మిస్ ఫైర్ అయిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. జగన్ అంచనాలు తలకిందులు అవ్వడమే కాకుండా పవన్, చంద్రబాబు మధ్య స్నేహం మరింత స్ట్రాంగ్ అయ్యేలా చేసింది. పవన్ ఒంటరిగా పోటీ చేస్తే ఓట్లు చీలి తాను మళ్లీ అధికారంలోకి వస్తానని జగన్ భావించేవారు. దీంతో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు కన్నా ఎక్కువగా పవన్ కల్యాణ్ వెంట పడేవారు. కానీ, జగన్ ఊహకు భిన్నంగా ఆ ఇద్దరూ ఏకమవడంతో అధికారం వైసీపీ చేతుల నుంచి జారిపోయింది. ఎన్నికల అనంతరం కార్యకర్తలు, నాయకులతో పలుమార్లు మాట్లాడిన జగన్.. పవన్ విషయంలో విమర్శలు శ్రుతిమించాయనే విషయాన్ని గ్రహించారని అంటున్నారు. అందుకే ప్రస్తుతం ఆయన జోలికి వెళ్లకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ను మాత్రమే టార్గెట్ చేస్తున్నారని అంటున్నారు. తాజాగా మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో ములాఖత్ అయ్యేందుకు విజయవాడ వచ్చిన జగన్.. మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు, లోకేశ్ పైనే తీవ్ర విమర్శలు చేశారు. దాదాపు 30 నిమిషాల పాటు మీడియాతో మాట్లాడిన జగన్ కూటమి ప్రభుత్వంలో అత్యంత కీలకంగా పనిచేస్తున్న డిప్యూటీ సీఎంపై వీసమెత్తు మాట కూడా ఆడలేదు. కనీసం ప్రభుత్వం అన్యాయంగా ప్రవర్తిస్తుంటే పవన్ ఏం చేస్తున్నారన్న ప్రశ్న కూడా వేయలేదని గుర్తు చేస్తున్నారు. ఇది జగన్ లో మారిన వైఖరికి నిదర్శనమని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సహజంగా జగన్ ఎప్పుడూ డిప్యూటీ సీఎంపై విమర్శల దాడి చేసేవారని అంటున్నారు. డిప్యూటీ సీఎం హోదాలో పవన్ మాట్లాడిన తర్వాతే వైసీపీ సోషల్ మీడియా అరెస్టులు జరిగాయని, పవన్ ను రెచ్చగొట్టడం వల్ల రాజకీయంగా జరిగే లాభం కన్నా, నష్టమే ఎక్కువగా ఉంటోందని వైసీపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అందుకే తమ అధినేతకు చెప్పి.. పవన్ విషయంలో కాస్త సడలింపు దోరణి అవలంబించాలని సూచించినట్లు చెబుతున్నారు. తమ కోరికను మన్నించి జగన్ మారారని తాజా ఇష్యూ నిరూపించిందని అంటున్నారు.

## ఇక, జనసేన డైరీ.. ఓపెన్.. !

పవన్‌ను మాత్రమే వైసీపీ టార్గెట్ చేసింది. ఈ క్రమంలోనే పవన్‌పై నాలుగు కేసులు నమోదయ్యాయి. కాకినాడలో వలంటీర్లను దూషించి.. వారిపై లేనిపోని ఆరోపణలు చేశారన్న కేసు ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది. ఇక, ట్రాఫిక్‌కు అడ్డం కలిగించారని విశాఖలో కేసు ఉంది. మంగళగిరిలోనూ ఇదే తరహా కేసు నమోదు చేశారు. ఇతర నేతలపై పెద్దగా కేసులు పెట్టలేదు. అయినప్పటికీ.. నాదెండ్ల హెచ్చరికల నేపథ్యంలో జనసేన డైరీ ఓపెన్ చేస్తే.. ఏం జరుగుతుందోనన్న చర్చ అయితే.. సాగుతుండడం గమనార్హం.

## నాగబాబు కోసం బీజేపీ త్యాగం ?

ఎత్తుగడలలో భాగంగానే విజయసాయిరెడ్డి రాజీనామా చేశారు అన్న చర్చ అయితే సాగింది. ఈ నేపథ్యంలో బీజేపీకే ఈ ఖాళీ అయిన రాజ్యసభ సీటు వెళ్తుంది అని మొదట్లో గట్టి ప్రచారం సాగింది. అది కూడా మాజీ సీఎం గా ఉన్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి ఇస్తారని కూడా ఊహాగానాలు వినిపించాయి. ఒక దశలో మెగాస్టార్ చిరంజీవిని మళ్ళీ పొలిటికల్ గా రీ ఎంట్రీ చేయించి ఆయనకు ఇస్తారని కూడా ప్రచారం సాగింది. కానీ ఈ మధ్యనే చిరంజీవి ఈ జన్మలో మళ్ళీ రాజకీయాల్లోకి రాను అని స్పష్టం చేశారు. అంతే కాదు తనకు బదులుగా తమ సోదరుడు పవన్ కళ్యాణ్ తన ఆశయాలను రాజకీయాల్లో నెరవేరుస్తారు అని కూడా చెప్పారు. దాంతో బీజేపీ మెగాస్టార్ మీద ఏమైనా ఆశలు పెట్టుకుంటే అవి కావు కుదరవు అని కచ్చితంగా రూఢీ అయినట్లు అయింది. ఈ నేపథ్యంలో బీజేపీకి నల్లారి ఒక ఆప్షన్ గా ఉంది. అయితే బీజేపీకి మంచి మిత్రుడిగా ఉన్న జనసేన ఈ సీటు కోరుతోంది. పైగా మెగా ఫ్యామిలీకే ఆ సీటు అడుగుతోంది అని అంటున్నారు. మెగా బ్రదర్ నాగబాబు రాజ్యసభకు వెళ్ళేందుకు మార్గం సుగమం చేయాలని బీజేపీ పెద్దలను కూటమి మిత్రులు కోరుతున్నారని తెలుస్తోంది. ఏపీ నుంచి ఇప్పటికి మూడు ఖాళీలలో టీడీపీ నుంచి ఇద్దరు, బీజేపీ నుంచి ఒకరు రాజ్యసభకు వెళ్ళారు. మరి కీలకమైన మరో మిత్రుడిగా జనసేనకు ఈసారి ఆఫర్ ఇవ్వడం న్యాయం ధర్మం అని కూడా అంటున్నారు. పైగా నాగబాబు ఆయన పార్టీ జనసేన ఇప్పటికే బీజేపీకి అనకాపల్లి ఎంపీ సీటు త్యాగం చేశారు. ఇలా ఏ విధంగా చూసుకున్నా నాగబాబుకే ఈ రాజ్యసభ కట్టబెట్టడం కూటమి ధర్మంగా కనిపిస్తోంది అని అంటున్నారు. కళ్ళు మూసుకుంటే మరో పదిహేను నెలలలో అంటే 2026 జూన్ లో ఏపీ నుంచి నాలుగు రాజ్యసభ సీట్లు ఖాళీ అవుతాయి అందులో నుంచి బీజేపీ తన వాటా తీసుకోవచ్చు అని అంటున్నారు. దీంతో బీజేపీ పెద్దలు కూడా పునరాలోచనలో పడ్డారు అని అంటున్నారు. నాగబాబుకే ఈ సీటు ఇచ్చేందుకు అయితే సూత్రప్రాయంగా అంగీకారం కుదిరింది అని అంటున్నారు. మరో వైపు నాగబాబు కూడా రాజ్యసభకు వెళ్ళేందుకే ఆసక్తిని చూపిస్తున్నారు అని అంటున్నారు. 2028 జూన్ దాకా పదవీ కాలం ఉన్న ఈ ఎంపీ సీటును ఆయన బలంగా ఆశిస్తున్నారు అని అంటున్నారు. నాగబాబుని మంత్రిగా తీసుకుంటామని చంద్రబాబు ఆ మధ్య ప్రకటన చేసినా అది ఇపుడు అంత తొందరగా అయ్యే వ్యవహారంగా లేదని అంటున్నారు. కేవలం నాగబాబు కోసమే మంత్రి వర్గంలో మార్పులు చేయలేరని అంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి ఇంకా ఏడాది కూడా కాలేదని అందువల్ల ఇప్పట్లో మంత్రివర్గంలో చేరికలు అయినా మార్పులు అయినా ఉండవని అంటున్నారు. అలా చూసుకుంటే నాగబాబుకు ఏ పదవీ దక్కక అన్యాయమే జరుగుతుందని అందుకే ఆయనను ఖాళీగా ఉన్న రాజ్యసభ సీటుని ఇచ్చి పెద్దల సభకు పంపించాలన్నదే తెలుగుదేశం అభిమతమని అంటున్నారు. పవన్ కూడా జాతీయ రాజకీయాల్లో తన సోదరుడు ఉండాలని బలంగా కోరుకుంటున్నారు. రేపటి రోజున కేంద్ర మంత్రివర్గ విస్తరణ జరిగితే కచ్చితంగా నాగబాబుకు పదవి దక్కుతుందని కూడా అంటున్నారు. మొత్తానికి చూస్తే బీజేపీ త్యాగం చేసి నాగబాబుకు ఈ సీటుని ఇస్తోంది అని అంటున్నారు. మరి ఈ ప్రచారంలో వాస్తవం ఎంత అన్నది చూడాల్సి ఉంది.

## పురందేశ్వరికి ఢిల్లీ పిలుపు

రాష్ట్ర పర్యటనకు వచ్చిన సమయంలోనే అమిత్ షా స్పష్టం చేసారు. ఏపీకి కేంద్రం అందిస్తున్న సాయం గురించి ప్రజల్లోకి వెళ్లాలని నిర్దేశించారు. అదే సమయంలో పార్టీ నాయకత్వ మార్పు పైన చర్చ జరిగింది. ఇప్పటికే పార్టీ నేతలు తమ అభిప్రాయాలను స్పష్టం చేసారు. ఏపీలో సామాజిక సమీకరణాలకు అనుగుణంగా రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక పైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇదే సమయం లో పురందేశ్వరికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది.

కూటమిలో కొనసాగుతున్నా..

ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న పురందేశ్వరి స్థానంలో మరొకరిని ఎంపిక చేసే అంశం పైన కొద్ది రోజులుగా పార్టీ నాయకత్వం కసరత్తు చేసింది. కొత్తగా ఎవరికి అవకాశం ఇవ్వాలనే దాని పైన ఒక నిర్ణయానికి వచ్చింది. ఈ సమయంలో పురందేశ్వరి ఢిల్లీ లో పార్టీ నాయకత్వానికి అందుబాటు లో ఉండనున్నారు. కూటమిలో ఉన్నా.. పార్టీలో చేరికల విషయంలో ఎలాంటి అలసత్వం వద్దని పార్టీ నాయకత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. అయితే, బీజేపీలో చేరికల పైన టీడీపీ నేతలు కొంత మంది అభ్యంతరాలు వ్యక్తం చేయటం పైన బీజేపీ నాయకత్వం ఆరా తీస్తోంది. కూటమిలో బీజేపీ ఉన్నా.. పార్టీలో చేరికల విషయంలో ఏ మాత్రం సంకోచించాల్సిన అవసరం లేదని తేల్చేసారు.

## 'కదిలే' కష్టజీవులకు సీబీఎన్ భరోసా!

వెళ్లి దర్శించుకుంటే సకల పాప హరణం జరుగుతుందని భక్తులు భావిస్తుంటారు. అందుకే అలిపిరి నుంచి మెట్ల మార్గంలో కాలినడకన భక్తులు బయలుదేరుతుంటారు. కాలినడకన వెళ్లే భక్తులు గోవిందా నామస్మరణ చేసుకుంటూ వెళ్తుంటే.. ఆ శ్రావ్యమైన ధ్వనులు సప్తగిరుల్లో ప్రతిధ్వనిస్తుంటాయి. తిరుమల క్షేత్ర దర్శనంలో కాలినడక దర్శనానికి అంతటి ప్రాధాన్యం ఉంది. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అలిపిరి వద్ద కాలినడక మొదలుపెడతారు. పిల్లాపాపలతో కలిసి ఒక్కొక్క మెట్టును మొక్కుకుంటూ ఉత్సాహంగా యాత్ర ప్రారంభిస్తారు. గోవిందుడిని స్మరించుకుంటూ అదిగో..అల్లదిగో అంటూ వెంకన్న దర్శనానికి ఎత్తైన కొండలను అధిరోహిస్తూ పయనిస్తుంటారు. వేలాది భక్తులు మెట్ల మార్గంలో కాలినడక యాత్రలో వీరికి నీళ్లు, ఆహార పదార్థాలు, ఇతర చిరుతిళ్లు అందించేందుకు చిరు వ్యాపారులు సైతం ఉంటారు. వీరు తమ సరుకులు అమ్మడానికి నిత్యం భక్తులతో పాటు కొండపైకి ఎక్కుతూ దిగుతూ ఉంటారు. ఎంతో కష్టమైన తిరుమల కొండను ఒక్కసారి ఎక్కడానికి భక్తులు చెమటోడ్చాల్సి వస్తుంటుంది. అయితే ఈ చిరువ్యాపారులు ప్రతీ రోజు కిందికి మీదకు సాధారణంగా నడుస్తూనే ఉంటారు. వీరి గురించి తాజాగా బీబీసీ ఓ ప్రత్యేక కథనాన్ని వీడియో రూపంలో విడుదల చేసింది. దీన్ని చూసిన ప్రతీ ఒక్కరూ అలిపిరి చిరువ్యాపారుల కష్టాన్ని చూసి చలించిపోతున్నారు. వారిలో కొందరు మాట్లాడిన తీరు, తమ కష్టాన్ని వెల్లబుచ్చుకున్న తీరు నెటిజన్లను ఆకట్టుకుంటోంది. భక్తులకు ఆహార పదార్థాలు అమ్మడానికి తాము రోజూ ఎంతో కష్టాన్ని అనుభవించాల్సి ఉంటుందని, కానీ దాన్ని 'బరువు' అనుకోమని, తమ 'బాధ్యత' అనుకుంటామని చెప్పడంపై.. వారి సేవలను నెటిజన్లు కొనియాడుతున్నారు.

## వంశీని సమర్థించడం

# జగన్ మరో తప్పు

**చేసిన పాపాలకు మూల్యం తప్పదు**

**త్వరలో ఆ జైలుకు వెళ్తాననే భయంతో సౌకర్యాలు చూడటానికి వెళ్ళాడా?**

**జగన్ తీరుపై మండిపడ్డ గన్ని కృష్ణ**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: రాజకీయాలతో సంబంధం లేని తన భార్యను అసహ్యంగా దూషించడాన్ని తట్టుకోలేక చంద్రబాబు కంటకారిన ప్రతీ కన్నీటిబొట్టుకూ మూల్యం చెల్లించవలసి వుందని,అందులో భాగంగానే అధికారమదంతో రెచ్చిపోయిన గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఇప్పుడు జైలు ఊచలు లెక్కపెడుతున్నారని,ఆ కోవలోనే త్వరలో వైసిపి అధ్యక్షుడు జగన్మోహనరెడ్డి వెళ్ళడం ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు.వల్లభనేని వంశీని జగన్ జైల్లో కలవడం..తన తోటి దొంగను కలిసినట్లు ప్రజలు భావించాలని, తను తనసహచరులు త్వరలో వెళ్లబోతున్న జైల్లో సౌకర్యాలెలా వున్నాయో పరిశీలన చేసుకోవడానికి జగన్ వెళ్లాడా అనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు.వంశీని తెలుగుదేశం పార్టీ అన్యాయంగా జైల్లో పెట్టిందని,వంశీకి ఏపాపమూ తెలియదని జగన్ చేసిన వ్యాఖ్యలపై జనం ముక్కున వేలేసుకుంటున్నారని మండిపడ్డారు. వైసీపీ నాయకులను అన్యాయంగా కేసుల్లో ఇరుకిస్తున్నారని,కూటమి ప్రభుత్వం శాశ్వతం కాదని, త్వరలో తన ప్రభుత్వం వచ్చినపుడు బదులు తీర్చుకుంటానని జగన్ వ్యాఖ్యలు తన అహంకారానికి పరాకాష్ఠ అని అన్నారు.వల్లభనేని వంశీ, కొడాలి నాని,పేర్ని నాని వంటివాళ్లు అధికారమదంతో వాగిన వాగుళ్లు తిట్టిన తిట్లు శాపనార్థాలు జగన్ మరిచిపోయినా బాధితులు, రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదని, వాళ్ళ వ్యాఖ్యలు బట్టి వైసిపిని ప్రజలు ఛీత్కరించారని అన్నారు. సాక్షాత్తు చంద్రబాబుని లోకేష్ నీ భువనేశ్వరిని ఎంత అసభ్యంగా తూలనాడి వ్యక్తిత్వహననం చేసారో ఎవరూ మరిచిపోలేదని, ఆరోజును జగన్,అతని సహచరులు.. ఆవిషయం మరిచిపోకుడదని అన్నారు. ప్రత్యర్థి పార్టీనాయకులమీద జగన్ పెట్టిన కేసులు.. ఆయన అండ చూసుకుని రెచ్చిపోయి నానా దౌర్జన్యాలు దుర్మార్గాలు దోపిడీలు చేసిన ఆయన అనుచరుల చేష్టలు మరిచిపోయారా అని గన్ని ప్రశ్నించారు. సాక్షాత్తు ప్రధాన ప్రతిపక్షనేతను చట్టవిరుద్ధంగా 54 రోజులపాటు అక్రమంగా జైల్లో నిర్బంధించిన రోజులు జగన్ మరిచిపోయి శ్రీరంగనీతులు చెప్తే నమ్మే మూరు?లెవరూ లేరన్న విషయాన్ని గుర్తుంచుకుంటే మంచిదని గన్ని కృష్ణ అన్నారు.

## శాసనమండలిలో

# కూటమి వాయిస్ వినిపిదాం !

*అందుకు ఓటర్లను బలోపేతం చేదాం !*

*పలు విద్యాసంస్థల్లో గన్ని కృష్ణ,వాసంశెట్టి సత్యం విస్తృత ప్రచారం*



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థి రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గన్ని కృష్ణ మరియు మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, కూటమి పార్టీ నాయకులతో కలిసి పలు ప్రైవేట్ విద్యాసంస్థల్లో విస్తృత ప్రచారం చేశారు. రామచంద్రపురంలోని పలు విద్యాసంస్థల్లో నేరుగా ఓటర్లను కలిసి,కరపత్రాలు పంచుతూ ఓట్లు అభ్యర్థించారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ శాసనమండలిలో పట్టభద్రుల వాణి వినిపించే సత్తా ఉన్న నాయకుడు రాజశేఖర్ అని అన్నారు. కూటమి అభ్యర్థిని గెలిపించడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి పట్టబద్రులు కృషి చేయ్యాలని పిలుపునిచ్చారు. అనంతరం పలు గ్రామాల్లో పట్టబద్రుల ఓటర్లను కలిసి ప్రభుత్వ అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్క్యులర్‌ను తక్షణమే

# ఉపసంహరించుకోవాలి



**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** జెఎన్‌టియుకెలో ఔట్ సోర్సింగ్ డ్రైవర్లను వేధింపులకు గురిచేసేలా యూనివర్శిటీ అధికారులు జారీ చేసిన సర్క్యులర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఇన్‌ఛార్జ్ విసి మురళీకృష్ణకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ 2008లో జెఎన్‌టియుకెలో వందల సంఖ్యలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించారని తెలిపారు. వారి నియామకం సందర్భంగానే విద్యార్హతలు, నైపుణ్యతను పరిశీలించారని గమనించాలన్నారు. తాజాగా ఇచ్చిన సర్క్యులర్ డ్రైవర్సను వేధించేలా ఉందన్నారు. చాలీచాలని జీతాలతో ఏళ్ళ తరబడి సేవలు అందిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సేవలను ఉన్నతాధికారులు గుర్తించాలన్నారు. ఎవరైనా చిరుద్యోగులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే వారి దృష్టికి తీసుకొచ్చి సరిదిద్దకుండా వారి పొట్ట మీద కొట్టడం సరి కాదన్నారు. దీనిపై ఇన్‌ఛార్జ్ విసి మురళీకృష్ణ స్పందిస్తూ కమ్యూనికేషన్ గ్యాప్‌తో జరిగిందని, తమ వల్ల డ్రైవర్స్‌కే కాదని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎవ్వరికీ అన్యాయం జరగదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, తదితరులు పాల్గొన్నారు.



## శివరాత్రి ఏర్పాట్లపై

# ప్రముఖుల చర్చ

**ఎన్ డి ఏ నాయకులతో చర్చించిన రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ**

**రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ**

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని మండల ఆఫీసులో శివరాత్రి సందర్భంగా పట్టిసీమలో ఏర్పాట్లకు సంబంధించి కమిటీలు గురించి సీతానగరం మండలంలోని ఎన్డీఏ కూటమి నాయకులతో రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ & రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి, రాజానగరం నియోజవర్గ శాసనసభ్యులైన బత్తుల బలరామకృష్ణ, రాజానగరం నియోజవర్గ బిజెపి ఇన్చార్జి నీరుకొండ వీరన్న చౌదరి చర్చించారు. ఈ కార్యక్రమంలో సీతానగరం మండలంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఈడిఎం

# పోస్టు రాత పరీక్ష

**హాజరైన 93 మంది అభ్యర్థులు**

**కలెక్టర్ పి. ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాకు చెందిన నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ కి చెందిన ఈ-గవర్నెన్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఈ డి ఎం ) కాంట్రాక్టు పోస్ట్ భర్తీ కోసం నిర్వహించిన రాత పరీక్షకు 93 మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. పరీక్ష ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ఈ డి ఎం రాత పరీక్ష ను పరిపాలన అధికారి ఎండీ ఆలీ, సెక్షన్ సూపరింటెండెంట్ మహేశ్వరి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి వివరాలు తెలియ చేస్తూ, పొరుగుసేవల కింద కాంట్రాక్ట్ పద్ధతిలో ఈ డి ఎం పోస్టు కోసం 115 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 93 మంది (81 శాతం) హాజరు కాగా, 22 మంది అభ్యర్థులు హాజరుకాలేదని తెలిపారు.

## శ్రీరామ ఉత్సవసమితి నూతన అధ్యక్షునిగా

# పతివాడ రామరాజు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక ఆర్యాపురం, రాజమహేంద్రవరం నందు శ్రీరామ ఉత్సవ సమితి కార్య వర్గ సమావేశం శ్రీరాజేంద్ర సేవా సమితి భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ఏప్రిల్ 6న శ్రీరామ నవమి పురస్కరించుకుని జరగబోవు భారీ బైక్ ర్యాలీ ఉత్సవం కొసం కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.ఈసారి ఇరవై ఐదు వేల బైక్ లతో ఈకార్యం జరిగే విధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆ తదనంతరం రాబోవు రెండు సంవత్సరాలకు కొత్త కార్యవర్గమును ఏర్పాటు చేయడం జరిగింది.దీనిలో భాగంగా అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది పతివాడ రామ రాజును,ఉపాధ్యక్షులుగా టెడ్లెన్స్ ఐ.టీ.సొల్యూషన్స్ అధినేత రాంకుమార్,రామదేవును, సత్య దేవ నర్సరీ పుల్లారాజశేఖర్ , కార్యదర్శిగా ప్రముఖ వ్యాపారి యడ్లపల్లి అయ్యప్ప స్వామిని , సహ కార్యదర్శి న్యాయవాది కె.ఎల్. భవాని,కోశాధికారిగా ఆడిటర్ తాడోజు సాయికృష్ణ, కార్యవర్గ సభ్యులుగా దినేష్ వైష్ణవ్,మదర్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ అధినేత గండేపూడి సురేష్ ,ప్రముఖ న్యాయవాది. తవ్వల వీరేంద్రనాథ్,ప్రముఖ సేవా సంస్థ అమ్మఒడి సేవా తరంగిణి వ్యవస్థాపక కార్యదర్శి అలికాని సత్య శివకుమార్, తదితరులను ఏర్పాటు చేశారు.

## ప్రశ్నించే గొంతు

# మూగబోయింది

**పచ్చిమాల బాబ్జి ఇక లేరు**

**కన్నీటి సంద్రంలో వన్నె చింతలపూడి గ్రామస్తులు**





**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** నిరంతపోరాట యోధుడు,సామజిక కార్యకర్త, అంబేద్కర్ నేషనల్ పిలోషిప్ అవార్డు,ఆంధ్ర శ్రీ అవార్డు గ్రహిత పచ్చిమాల బాబ్జి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. మంగళవారం అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి అంబేద్కర్ నగర్ లో తన స్వగృహం నుండి స్మశాన వాటిక వరకు ఉద్యమ నాయకులు పచ్చిమాల బాబ్జి బంధువులు,దళిత నాయకులు, ప్రజా సంఘాల నాయకులు బాబ్జి అభిమానులు, వన్నె చింతలపూడి గ్రామస్థులు మధ్యలో వేలాది అభిమానులు మధ్యలో అంతిమయాత్ర నిర్వహించారు. బాబ్జి చిన్న నాటి నుండి కష్టపడి చదివి ఉద్యోగం సాధించిచారు. ఒకపక్క ఉద్యోగం చేస్తూ మరో పక్క ఉద్యమ పోరాటాలు పాల్లోనేవారు. అప్పటిలో కూలీ రేట్లు పెంచాలని అనేక ఉద్యమాలు చేసి కూలీలకు అండగా నిలిశారు బాబ్జి, పాఠశాలలో సమస్యలు తెలుసుకుని ఓ ఎన్ జి సి వంటి సంస్థలతో మాట్లాడి ఫర్నిచర్, సమకూర్చి విద్యకు తన వంతు సహకారం అందించేవారు. తాండవపల్లి లొ ఆక్వా చెరువులు వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నని ఉద్యమం చేపట్టి అధికారుల సైతం పరిగెత్తించిన ఘనత బాబ్జి కి బాధ్యత దక్కింది. బాబ్జి భౌతికయాన్ని పలు నాయకులు బంధువులు,ప్రజా సంఘ నాయకులు దళిత నాయకులు రాజకీయ నాయకులు అభిమానులు భౌతికయాన్ని సందర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అంతిమయాత్రలో అధిక సంఖ్యలో బంధువులు, నాయకులు అభిమానులు రాజకీయ నాయకులు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## గల్ఫ్ దేశాలు వెళ్ళే

# వారికి గుడ్ న్యూస్

**నకిలీ ఏజెంట్లు చేతిలో మోసపోకండి**

**కలెక్టరేట్ వద్ద ఉన్న హెల్ప్ డెస్క్‌ను ఉపయోగించుకోండి**

**జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్**




**అమలాపురంటౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం ఫిబ్రవరి 18: ఉద్యోగార్థులు, ఉపాధి కోరుకునే వారు గల్ఫ్ దేశాలలో ఉపాధి లభిస్తే ఆర్థికంగా కుటుంబాలు నిలదొక్కుకునే అవకాశం ఉంటుందనే ఆశతో అప్పు చేసి ఏజెంట్లు చేతిలో డబ్బు పెట్టి చాలామంది మోస పోతున్నారని వీరు సరైన పాస్ పోర్ట్ అనుమతులు జారీ చేయకుండా కేవలం సందర్శన వీసాతో నిరుద్యోగ యువతను పంపుతూ అక్రమాలకు పాల్పడుతున్న సంఘటనలు నేపథ్యంలో ఈ యొక్క అక్రమ దోపిడీకి చెక్ పెడుతూ సరైన మార్గ నిర్దేశంతో విదేశాలు పంపేందుకై స్థానికంగా కలెక్టరేట్ నందు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక గోదావరి భవన్ నందు విదేశాలకు వెళ్లాలనుకునే వారు, వెళ్లి మోసపోయిన వారు, ఏజెంట్లుగా వ్యవహరించిన వారితో గల్ఫ్ ఉద్యోగాలపై అవగాహన సదస్సు, జిల్లా ఔట్రిచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగార్థులను, ఉపాధి కోరుకునే నిరుద్యోగ యువతను మోసం చేసి విదేశాలకు పంపించే అక్రమ ఏజెంట్లు, బలవంతంగా ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు విదేశాలకు వెళ్లాలనుకునే వారికి పూర్తి మార్గ నిర్దేశం చేస్తూ అన్ని అనుమతులతో పంపించేందుకు విదేశీ వ్యవహారాల హెల్ప్ డెస్క్ ను నెలకొల్పనున్నట్లు తెలిపారు. ఉపాధి కోరుకునే వ్యక్తులను అక్రమ ఏజెంట్లు లక్ష్యంగా చేసుకోవడంతో ఎంతగానో ఆర్థికంగా నష్టపోతున్న నేపథ్యంలో ఈ హెల్ప్ డెస్క్ ను వారికి ఒక దిక్సూచిగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కోనసీమ జిల్లాలో వివిధ మార్గాల్లో మోసపోయామని గత ఆరు మాసాలుగా నిరుద్యోగ యువత నుండి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ యొక్క హెల్ప్ డెస్క్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. జిల్లా నుండి జీవనోపాదుల కొరకు విదేశాలకు వెళ్లే వారికి ఇటీవల కాలంలో పలు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని గుర్తించడం జరిగిందన్నారు. జీవనోపాదులు ఎక్కడ బాగుంటే అక్కడకు వెళుతున్నారని అక్కడ లీగల్ సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. ఇలా వెళ్లాలనుకునే వారితో సమగ్రంగా చర్చించి మార్గ నిర్దేశం చేయాలని దృఢ సంకల్పంతో హెల్ప్ డెస్క్ ను తీసుకురావడం జరిగిందన్నారు. నకిలీ ఏజెంట్లు నమ్మబలికి సరైన పాస్ పోర్ట్ అనుమతులు లేకుండా స్థానికులను మోసాలతో నానా ఇబ్బందులు పెడుతున్నట్లు పలు ఫిర్యాదులు అందాయన్నారు. స్థానికంగా కలెక్టరేట్ నందు 15 రోజుల్లో ఏడుగురు సిబ్బందితో సంవత్సరం పొడవునా పనివేళల్లో ఈ హెల్ప్ డెస్క్ పనిచేసే విధంగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. 22 మండలాలలో విదేశాలకు వెళ్లాలనుకునే వారికి ఈ హెల్ప్ డెస్క్ పూర్తి గా సహకరిస్తుందన్నారు. స్థానికంగా ఒక ఉద్యోగం పేరు చెప్పి విదేశాల్లో వేరొక అసాంఘిక ఉద్యోగం ఇప్పించడం జరుగుతోందని వాటికి కూడా చెక్ పెట్టేందుకు ఈ డెస్క్ ఉపయోగపడుతుందన్నారు. అనుసరక్షిత ఉపాధి అవకాశాలను మార్కెట్ చేసి నెట్వర్క్ లను అడ్డుకునేందుకు ఈ డెస్క్ ఉపకరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఏజెంట్ల ద్వారానే విదేశాలకు వెళ్లాలని తద్వారా అక్కడ ఏ ఇబ్బంది వచ్చినా ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహిస్తుందన్నారు. జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఈ హెల్ప్ డెస్క్ విదేశాలకు వలస వెళ్లి ఉద్యోగాలు చేయాలనుకునే నిరుద్యోగ యువతకు ఒక వరంగా నిలుస్తుందన్నారు. వలసదారుల రక్షణ చట్టం హైదరాబాద్ ప్రతినిధి అంగర రవి కుమార్ మాట్లాడుతూ విదేశీ ఉద్యోగార్థులు లైసెన్స్ పొందిన నియామక ఏజెంట్లతో మాత్రమే సంప్రదించాలని విదేశీ వ్యవహారాల శాఖ సూచిస్తుందన్నారు. విదేశీ ఉద్యోగాల కోసం భారతీయ పౌరులను నియమించుకోవడానికి ఒక వ్యక్తి లేదా ఏజెన్సీకి విదేశాంగ మంత్రిత్వ శాఖ నుండి చెల్లుబాటు అయ్యే లైసెన్స్ తప్పనిసరని స్పష్టం చేశారు. లైసెన్స్ లేకుండా ఇటువంటి నియామకాల్లో పాల్గొనడం 1983 వలస చట్టం యొక్క ఉల్లంఘన అవుతుందని ఇందులో పాల్గొన్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారన్నారు. విదేశీ నియామక ఏజెంట్లు అవసరమైన లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి వలసదారుల రక్షణ (%జూశీవ%) కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. POE కార్యాలయం వలసదారుల అనుమతులపై నిశితంగా పర్యవేక్షిస్తుందన్నారు. సురక్షితమైన చట్టబద్ధమైన వలసలను ప్రోత్సహించడానికి విదేశాంగ మంత్రిత్వ శాఖ సహకారం అవసరమన్నారు. విదేశీ ఉద్యోగార్థుల నైపుణ్యం పెంపుదల వలస కార్మికుల సంక్షేమం, భారతీయ యువతకు 1983 వలస చట్టంపై అవగాహన, అక్రమ ఏజెంట్ల కార్యనిర్వహణ విధానం, దుర్బల వలసదారుల దోపిడీని తగ్గించడానికి, అక్రమ నియామక ఏజెంట్ల కార్యకలాపాలను అరికట్టేందుకై హెల్ప్ డెస్క్ తోడ్పాటు నందిస్తుందన్నారు. విదేశాలకు వలస వెళ్లే భారతీయుల రక్షణ సంక్షేమమే లక్ష్యంగా ఈ హెల్ప్ డెస్క్ మార్గనిర్దేశం చేస్తుందన్నారు. విజిటర్ పాస్ పోర్ట్ తో కాకుండా, (ఈసీఆర్) ఇమిగ్రేషన్ సర్టిఫికేషన్ రిజిస్టర్ కేటగిరీ పాస్పోర్ట్ హోల్డర్లు మాత్రమే విదేశాలలో ఉద్యోగం పొందడానికి వలసదారుల రక్షణ కార్యాలయం నుండి వలస అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు. ఏయే దేశాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నది, ఏ విధంగా చేజిక్కించుకోవాలన్న అంశాలు తదితర వివరాలను విశదీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మోసపోయిన వ్యక్తులు మోసపూరిత విధానాలను అధికారులకు వివరించారు. ఇకపై ఇటువంటి చర్యలకు ఆస్కారం లేకుండా ఈ హెల్ప్ డెస్క్ ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శివశంకర్ ప్రసాద్, వికాస పీడి కె.లచ్చారావు, డిఎస్డిఓ హరి శేషు, వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి**

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఎన్ డి ఏ కూటమి బలపరిచిన పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని పాలూరి సత్యానందం పట్టబద్రులను కోరారు. ఈ నెల 27 న జరగబోయే ఎన్నికలలో పట్టబద్రులు వరుస నెంబర్లలో పేరాబత్తుల రాజశేఖర్ ఎదురుగా ఉన్న గడిలో 1 నెంబరు వ్రాసి. మొదటి ప్రధాన్యత 1 సంఖ్య ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రులను పాలూరి కోరారు. ఈసందర్భంగా పాలూరి మాట్లాడుతూ ఏడు నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారని రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని పాలూరి కోరారు.



## మైనర్ బాలికపై అత్యాచారం

**- ఫోక్సో కేసు నమోదుతో దర్యాప్తు**

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట టౌన్ పరిధిలో ఓ మైనర్ బాలికపై అత్యాచారం ఘటనపై టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. మండపేటకు చెందిన మైనర్ బాలిక పదో తరగతి చదువుతుంది. పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ క్రాంతి కుమార్ అత్యాచారం చేసినట్లు బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై మండపేట పోలీసులు కేసు నమోదు చేశారు. గొల్లపుంతకు చెందిన ఆటో డ్రైవర్ క్రాంతి కుమార్ (25)కు భార్య కుమారుడు ఉన్నారు. సమీపంలో ఉండే పదవ తరగతి బాలిక తో కొంతకాలం క్రిందట పరిచయం ఏర్పడింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి బాలికపై అత్యాచారం చేసినట్లు బాలిక తల్లిదండ్రులు తెలిపారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సురేష్ తెలిపారు.





బుధవారం 19/ ఫిబ్రవరి/2025
www.viswamvoice.com

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

విశ్వంవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

## తప్పు చేస్తే సొంత పార్టీ వారికైనా శిక్ష

**- నేరస్థులను సమర్థించడమే వైసిపికి పరిపాటిగా మారింది**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** నేరస్థుల ను సమర్ధించే రాజకీయ పార్టీ నేరస్థుల పార్టీనే అవుతుంది, అందుకు జగన్మోహన్‌రెడ్డి వైసిపి నిదర్శనం మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడికి సూత్రధారి వల్లభనేని వంశీ అనేది జగమెరిగిన సత్యం వైసిపి అధికారంలో వుండగా ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన డ్రైవర్ సుబ్రహ్మణ్యం చంపి డోర్ డెలివరీ చేసిన చరిత్ర ఉంది. అలాంటి వ్యక్తిని పక్కన కుర్చో పెట్టుకుని సభలు సమావేశాలు పెట్టడం, జైలు నుంచి విడుదల అయితే ఘన స్వాగతం పలకడం వైసిపికే దక్కింది. చరిత్ర లిఖించదగిన వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య ఆయన ప్రాతినిధ్యం వహించిన గన్నవరం నుంచి ఎమ్మెల్యేగా ఉండి వంశీ నేరాలు చేస్తే అతనికి మద్దతు ఇస్తారా నేరం ఎవరూ చేసినా వదలిపెట్టే ప్రసక్తి లేదని సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారని, నిందితుడిని పట్టుకుని జైలుకు పంపడం జరిగిందనేది వాస్తవం గ్రహించాలన్నారు. తప్పు చేస్తే సొంత పార్టీ వారికైనా శిక్ష తప్పదని చంద్రబాబునాయుడు రుజువు చేశారనేది గ్రహించాలి. అకారణంగా వైసిపి ప్రభుత్వంలో సిఎం చంద్రబాబునాయుడు, నేటి మంత్రులు అచ్చం నాయుడు, కొల్లు రవీంద్ర, సీనియర్ నాయకులు దేవినేని ఉమామహేశ్వర రావు మరికొంత మందిని జైలుకు పంపించారు. కాని తప్పు చేసినట్లు నిరుపించలేక పోయారు. తప్పును తప్పుగానే చూసే పార్టీ టీడీపీ,తప్పును వెనుకేసుకొచ్చి నేరస్థులను కొమ్ము కాసే పార్టీగా వైసిపి మిగిలిపోతుంది అని తెలుగుదేశం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల బాబ్జి మండల తెలుగుదేశం నాయకులు వైస్ ప్రెసిడెంట్ కంఠం శెట్టి శ్రీను బయ్య శ్రీనివాస్ లు తెలిపారు.

## వ్యాయామ విద్యా సెమినార్ నిర్వహించడం సంతోషదాయకం

**- జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ఎన్.రాజకుమారి**




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం ఫిబ్రవరి 18: డాక్టర్ బి.ఆర్.అం బేడ్కర్ కోనసీమ జిల్లాలో ఒక నూతన ఒరవడికి నాంది పలుకుతూ వ్యాయామ విద్య యొక్క ఆవశ్యకతను గూర్చి తెలియ జేయడానికి వ్యాయామ విద్యా సెమినార్ నిర్వహించడం సంతోషదాయకమని జిల్లా రెవెన్యూ అధికారి బి ఎల్ ఎన్ రాజకుమారి పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక అంబేద్కర్ భవన్ నందు జిల్లాస్థాయి లో సుమారు 237 ఉన్నత పాఠశాలలకు చెందిన వ్యా యామ ఉపాధ్యాయులు తో వ్యాయామ విద్యా సెమి నార్ను నిర్వహించారు ఈ సెమినార్ను తొలుతగా జ్యోతి ప్రజ్వలన గావించి డిఆర్ఓ, స్థానిక ఆర్డిఓ కె మాధవి, డీఈవో షేక్ సలీం భాషలు ప్రారం భించారు. ఈ సంద ర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ కేవలం పోటీ తత్వంతో విద్య పట్ల ఆసక్తిని చూపుతున్నారే తప్ప వ్యాయామం పట్ల ఆసక్తి చూపడం లేదని తద్వారా శారీరక మానసిక ఒత్తిళ్ల కు గురి అయ్యి ఆరోగ్యా లను కాపాడుకో లేకపో తున్నార న్నారు విద్యతో పాటుగా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్ర జాతి స్థాయిలలో రాణించి జిల్లాకు క్రీడా పరంగా మంచి గుర్తింపును తీసుకున్న రావ డంలో వ్యాయామ ఉపాధ్యా యులు కీలక భూమిక పోషించాలని ఆమె పిలుపునిచ్చారు . ప్రతి ఒక్కరిలో మానసిక రుగ్మతలను తొలగిస్తూ మానసిక ప్రశాంతతను పెంపొందించాలని అదేవిధంగా క్రీడల పట్ల ఔన్నత్యాన్ని ప్రదర్శించే విధంగా అన్ని విధాలుగా ప్రోత్సాహన్ని అందించా లన్నారు. స్థానిక ఆర్డిఓ కే మాధవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో వ్యాయామానికి లేదా నడకకు కొంత సమయం వెచ్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరు విద్య పట్ల ఏ విధమైన ఆసక్తిని చూపు తున్నారో అదే స్థాయి లో వ్యాయామాన్నీ అలవర్చు కొని మానసిక, శారీరక ఉల్లా సాన్ని మంచి ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు వ్యాయామ విద్య , క్రీడలకు సంబంధించిన ఒక సమావేశంగా కాకుండా అన్ని విషయాలపై కూలంకశమైన చర్చ జరిగిందన్నారు సాధారణంగా వ్యాయామ విద్యకు సంబంధించిన వివిధ అంశాలపై నిపుణులు ఆసక్తి కలిగిన వ్యక్తులు పాల్గొని సెమినార్ను విజయవంతం చేశారన్నారు. ఇటీవల నిర్వ హించిన కోనసీమ క్రీడ ఉత్స వాలు విజయవంతం కావ డంలో వ్యాయామ ఉపాధ్యా యులు ఎంత గానో కృషి సల్పారని ఈ సందర్భంగా ఆమె వారిని అభినం దించారు. ఈ సెమినార్లో వ్యాయామ విద్య యొక్క ప్రాముఖ్యత, వివిధ రంగాల ద్వారా ఎలా అభివృద్ధి చేయాలనే విషయాలపై చర్చలు నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా తెలిపారు. అంతే కాకుండా వ్యాయామ విద్యకు సంబంధించిన కొత్త పరిశోధ నలు సాంకేతికతలను గూర్చి ఈ సెమినార్లో చర్చించి నట్లు తెలిపారు వ్యాయామ విద్య యొక్క ప్రాముఖ్యతను విద్యార్థినీ విద్యార్థులకు తెలియ చెబుతూ ఆ దిశగా



సంపూర్ణంగా చైతన్యపరచాలని పిఈటిలను ఆదేశించారు. వ్యాయామ విద్యకు సంబంధించిన కొత్త విషయాలను చర్చించి వ్యాయామ విద్యను అభివృద్ధి చేయడానికి మార్గాలను అన్వేషించా లన్నారు. వ్యాయామ విద్యలో నిపుణులను ఒకచోట చేర్చి వ్యాయామ అభివృద్ధికై ఆలోచనలను జ్ఞానాన్ని పంచుకోవాలన్నారు. ఈ సెమినార్లో పాల్గొన డం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని. వ్యాయామ విద్య గురించి కొత్త విషయాలను ఈ సెమినార్ ద్వారా తెలుసుకోవడం జరిగిందన్నారు. వ్యాయామ విద్య సెమినార్ వ్యాయామ విద్య, క్రీడల అభివృద్ధికి ఒక ముఖ్యమైన చక్కటి వేదికగా నిలిచిందన్నారు. కార్పొరేట్ జీవన గమనంలో వ్యాయా మానికి కొంత సమయం కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాయామ ఉపాధ్యా యులు తమ పరిధిలోని విద్యార్థినీ విద్యార్థులను అన్ని విధాలుగా చైతన్యపరచి శారీరక మానసిక దృఢ త్వానికి తగిన ప్రోత్సాహాన్ని అందించి ఆరోగ్యకర సమాజ స్థాపన దిశగా వ్యాయామ ఉపాధ్యా యులు తమ వంతు కృషిని సల్పాలని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా రెండవ అదనపు జడ్జి వి నరేష్, ఉప విద్యా శాఖ అధికారి పి వీ సుబ్రహ్మ ణ్యం, ప్రసాద్ శ్రీనివాస్ గౌరీ శంకర్ గణపతి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ ఛలో తుని నిరసనకు పిల్లి సూర్యప్రకాష్

**- తుని వెళ్లే మార్గ మధ్యలో పోలీస్‌లు అడ్డగింత - గొల్లప్రోలు టోల్ ప్లాజా వద్ద ధర్నా**
**- అసలు ఎందుకు తుని మునిస్పల్ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా**



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** తుని మున్సిపల్ గత ఎన్నికలులో 30 వార్డులలో వైసీపీ గెలిచిందని అందరికి తెలిసిన విష్యమే. అయితే అందులో ఒకరు మృతి చెందాగా,మరొకరు రాజీనామా చెయ్యడం జరిగింది. ఇది ఇలా ఉండగా నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం తరువాత మిగతా 28 మందిలో 10 మంది కూటమి ప్రభుత్వంలో చేరడం జరిగింది. అస్సలు గొడవ ఇక్కడ నుండే మొదలు అయ్యింది. మెజారిటీ కోసం ఇంకా కొంతమందిని తన అధికార బలంతో ప్రయత్నం చేస్తుందని, అందుకు కూటమి ప్రభుత్వం నిరకుశ దౌర్జన్యం చేస్తుందని వైసీపీ పార్టీ ఆరోపణలు చేస్తుంది. అందులో భాగంగా ఛలో తుని నిరసన పిలుపునివ్వడం జరిగింది. తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ నిరంకుశ దౌర్జన్యానికి నిరసనగా మాజీమంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షులు పినిపె విశ్వరూప్ పిలుపు మేరకు దాడిశెట్టి రాజా, కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, అనంత బాబు మరియు రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్, అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్ తో పాటు సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఛలో తుని కార్యక్రమానికి ర్యాలిగా వెళుతుండగా వెళ్ళారు.


దీంతో శాంతి భద్రతలు దృష్టిలో ఉంచుకొని మార్గం మధ్యలో గొల్లప్రోలు టోల్ ప్లాజా వద్ద పోలీసులు అడ్డుకోవడం జరిగింది. అందుకు నిరసనగా ర్యాలిగా వెళ్ళిన మాజి వైసీపీ నాయకులు ధర్నాకు దిగడం జరిగింది.

## తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. కోరం లేకపోవడంతో నాలుగోసారి ఎన్నికను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. మళ్ళీ ఎన్నిక ఎప్పుడనేది త్వరలో నిర్ణయం ఉంటుందని తెలిపారు. ఎన్నికల కమిషన్‌కు పరిస్థితి వివరించి నిర్ణయం తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. అయితే వైస్ చైర్మన్ ఎన్నికకు టీడీపీ కౌన్సిలర్లు ప్రతీ సారీ హాజరవుతున్నప్పటికీ ఓటమి భయంతో వైసీపీ కౌన్సిలర్లను రహస్య ప్రాంతాల్లో దాచిపెట్టారనే ప్రచారం జరుగుతోంది. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా కనుసన్నుల్లోనే 17 మంది వైసీపీ కౌన్సిలర్లను నిర్బంధించి ఎన్నికకు రాకుండా చేస్తున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికకు కనీసం 15 మంది కౌన్సిలర్లు ఉండాల్సి ఉండగా.. 10 మంది కౌన్సిలర్లు మాత్రమే ఉండటంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఎన్నికను రద్దు చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రకటించారు. అయితే తిరిగి ఎన్నిక ఎప్పుడు నిర్వాహిస్తామనే విషయాన్ని త్వరలోనే చెబుతామని తెలిపారు. రెండు సార్లు కోరం లేకపోతే కోరంతో సంబంధం లేకుండా ఎన్నిక నిర్వహించే నిబంధన ఉన్న నేపథ్యంలో తదుపరి ఏం చేయాలనే దానిపై ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని బట్టి ముందుకు వెళ్తామని అధికారులు చెబుతున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు

**- వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ గణేష్ కుమార్ పాల్గొన్నారు. కొత్తపేట మండలం పలివెల గ్రామంలో పంచాయితీ కార్యాలయం,ఉన్నత పాఠశాలలో మరియు గ్రామంలోని పట్టభద్రుల వద్దకు వెళ్లి తమ ఓటును కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. అలాగే కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను, పంచాయితీ అధికారులను, సిబ్బందిని మరియు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలోని ఉద్యోగులను కలసి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వాడపాలెం గ్రామంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పట్టభద్రుల ఇంటింటికీ తిరిగి పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో వాసురెడ్డి రాంబాబు, పి సత్యవతి, కంఠంశెట్టి శ్రీనివాస్, పాలూరి సత్యానందం, బండారు బుల్లితాత, చవల జగన్నాధం, మిద్దె ఆదినారాయణ, ముత్యాల బాబ్జి, ధరణాల రామకృష్ణ, బూసి జయలక్ష్మి భాస్కరరావు, విల్ల మారుతీ, చిక్కట్ల అబ్బు, సదే శ్రీనివాస్, వాసంశెట్టి సత్యనారాయణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## 'ఎన్టీఆర్ సుజల స్రవంతి' పథకాన్ని గత వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది

**- ప్రజల ఆరోగ్య రక్షణకు శుద్ధమైన తాగునీరు అందించాలి: బొక్కా ప్రసాద్**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** పేద ప్రజలకు తక్కువ ధరకే శుద్ధమైన తాగునీరు అందించాలనే దృష్టితో 2014 లో తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన 'ఎన్టీఆర్ సుజల స్రవంతి' పథకాన్ని గత వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. అప్పుడు కేవలం రెండు రూపాయలకే లభించిన ప్యూరిఫైడ్ వాటర్ ఇప్పుడు ప్రైవేట్ సంస్థల ద్వారా 20-30 రూపాయలు ఖర్చు చేసి కొనాల్సిన పరిస్థితి వచ్చింది. సుమారుగా సామాన్య కుటుంబాలు తాగునీటికి ఒక నెలకు 2వేల నుండి మూడు వేలు రూ. ఖర్చు చేయవలసి వస్తుంది. తాగునీటి కాలుష్యం పెరిగిన ఈ రోజుల్లో పేద ప్రజలకు శుద్ధమైన నీరు మరింత అవసరమైందని స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం నీటి కాలుష్యం వల్ల ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఓఎన్జీసీ, ఆక్వా ,పట్టణాలు, గ్రామాల్లో ఉండే మురుగునీరు డ్రెయిన్స్ వల్ల పంట కాలువలు, గోదావరి నదుల్లో కలిసిపోవడం వల్ల నీటి కాలుష్యం విపరీతంగా పెరిగిపోయింది. నీటి కాలుష్యాన్ని తగ్గించడానికి చర్యలు మాత్రం శూన్యం. ఉదాహరణకు గోదావరి జిల్లాల్లో ప్రతి సంవత్సరం క్యాన్సర్, కిడ్నీ వ్యాధులు, ఇతర తీవ్రమైన ఆరోగ్య సమస్యలు బారిన పడిన వారు 70% పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం పునరుద్ధరణ చేయడం ద్వారా పేదలు మళ్లీ తక్కువ ధరకే శుద్ధమైన నీరు అందుకునే అవకాశం కలుగుతుంది. ఈ పథకం కొనసాగితే, ప్రమాదకరమైన వ్యాధుల ముప్పు తగ్గిపోగా, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం గట్టి బాసటగా నిలవడమే కాకుండా పేద ప్రజానీకానికి ఆర్థికభారం కాకుండా అతి తక్కువ ధరకే శుద్ధమైన నీటిని అందించవచ్చని కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు.

## రహస్య ప్రాంతాల్లో వైసీపీ కౌన్సిలర్లు.. టీడీపీ ఆగ్రహం





**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** తునిలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక వేళ సీన్ వైసీపీ వర్సెస్ టీడీపీగా మారింది. ఎన్నికలు జరుగకుండా చేస్తున్నారంటూ వైసీపీపై టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక కోసం మంగళవారం ఉదయం టీడీపీ కౌన్సిలర్లు సమావేశానికి వచ్చారు. అయితే తమ కౌన్సిలర్లను రాకుండా వైసీపీ అడ్డుకోవడంపై టీడీపీ నిరసనకు దిగింది. ఎన్నిక జరగకుండా వైసీపీ చేస్తోందంటూ మండిపడుతున్నారు టీడీపీ కౌన్సిలర్లు. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను టీడీపీ కార్యకర్తలు నెట్టివేశారు. వైసీపీ కౌన్సిలర్లను దాచిన ప్రాంతానికి వెళ్ళే ప్రయత్నం చేశారు. కొందరు వైసీపీ కౌన్సిలర్లు ఎన్నిక కోసం వెళ్లడానికి ప్రయత్నించగా.. టీడీపీ నేతలు పక్కనే ఉండడంతో మళ్లీ కౌన్సిలర్లను దాచేసింది వైసీపీ. ఈరోజు ఉదయం 10 గంటలకు ఎన్నికల జరగాల్సి ఉన్న నేపథ్యంలో ఇప్పటికే 10 మంది టీడీపీ కౌన్సిలర్లు సమావేశానికి వెళ్లారు. అయితే వైసీపీకి చెందిన 17 మంది కౌన్సిలర్లు ఎన్నికకు హాజరుకావాల్సి ఉంది. దీంతో టీడీపీ శ్రేణులు పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను బద్దలుకొడుతూ వైసీపీ కౌన్సిలర్లను దాచిన ప్రాంతానికి వెళ్లే ప్రయత్నం చేశారు.



## నోటీసు తీసుకోకుండా వెనక్కి వెళ్ళిపోయిన ముద్రగడ

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక మంగళవారం జరగనున్న నేపథ్యంలో ఛలో తునికి వైఎస్సార్‌సీపీ పిలుపునిచ్చింది. దీనికి సంఘీభావంగా ఆ పార్టీ నేత ముద్రగడ పద్మనాభం వచ్చారు. తుని రూరల్ పోలీసు స్టేషన్ సమీపంలో పోలీసులు అతనిని అడ్డుకున్నారు. నోటీసు ఇవ్వడానికి ప్రయత్నించారు. దీంతో నోటీసు తీసుకోకుండానే ముద్రగడ వెనక్కి వెళ్ళిపోయారు. కాగా తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక మూడోసారి వాయిదా పడింది. వైస్ చైర్మన్ ఎన్నిక జరగాల్సి ఉండగా, వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాకుండా ఆ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ ఇంట్లో నిర్బంధించారు. దీంతో కోరం లేక అధికారులు ఎన్నికను రద్దు చేశారు. మరోవైపు వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కౌన్సిలర్లు ఎన్నికకు హాజరవుతారు. ఈ క్రమంలో అక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ప్రమాదకర ఘాట్లలో స్నానాలు నిషేధం

**రాజమహేంద్రవరం సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రమాదకర ఘాట్లలో స్నానాలను నిషేధించాలని, భక్తులు వాటి వైపు వెళ్లకుండా బారికేడింగ్ చేయాలని రాజమహేంద్ర వరం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్‌గార్గ్ సూచించారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 26న మహాశివరాత్రి సందర్భంగా గోదావరి స్నానాలు చేసేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని స్నానాల రేవులన్నీ శుభ్రం చేయాలని, బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.





# 'సాల్ట్'తో ప్రాథమిక చదువులు ఇక పరిపూర్ణం





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రపంచ బ్యాంకు ఆర్థిక సాయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 'సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ టాన్స్ఫర్మేషన్' (సాల్ట్) పథకం అమలుతో ప్రాథమిక విద్య స్థాయిలో చదువులు పరిపూర్ణం అవుతాయని శంఖవరం మండల విద్యాశాఖ అధికారి సూరిశెట్టి వెంకటరమణ తన ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ పథకం అమలుకు ప్రపంచ బ్యాంకు 250 మిలియన్ డాలర్లను అందించ నున్నదని, ఫలితంగా దాదాపు 50,000,00 మందికి పైగా పిల్లలకు ప్రయోజనం చేకూరనుందని పేర్కొన్నారు. వారిలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని చేపడుతోందని ఆయన చెప్పారు. విద్యా పునాది స్థాయిలో సామర్థ్యాలు తగిన రీతిలో లేనందున ఉన్నత తరగతులకు వెళ్లే కొద్దీ విద్యార్థుల్లో ప్రమాణాలు సన్నగిల్లుతున్నాయి. ఈ పరిస్థితి నుంచి విద్యార్థులను దశల వారీగా 'సాల్ట్' ప్రాజెక్టు ద్వారా ఉత్తమ సామర్థ్యాలతో తీర్చిదిద్దుతారు. అభ్యసన సామర్థ్యాలను తరగతులకు తగ్గట్టుగా అభివృద్ధి చేస్తారని ఎమ్ఈఓ. వెంకటరమణ వివరించారు. సపోర్టింగ్ ఆంధ్రస్ లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ (సాల్ట్) పథకం 120 రోజుల జ్ఞాన జ్యోతి సర్టిఫికెట్స్ కోర్స్ శిక్షణను మంగళవారం ప్రారంభించారు. ప్రీస్కూల్స్ ను బలోపేతం చేయడానికి రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ, గ్రామహిళా, శిశు అభివృద్ధి సంక్షేమశాఖ, సమగ్ర శిక్ష , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా పరిశోధక మండలి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ శిక్షణను కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని 56 మంది అంగన్వాడీ కార్యకర్తలకు కత్తిపూడి జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలలోని రెండు తరగతి గదుల్లో ఆరు రోజుల పాటు ఇచ్చే ఈ శిక్షణను మండల విద్యాశాఖాధికారి నేతృత్వంలోనూ, అలాగే రౌతులపూడి మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు స్థానిక జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలలోని రెండు తరగతి గదుల్లో ఆరు రోజుల పాటు ఇచ్చే ఈ శిక్షణను శంఖవరం ఐసిడిఎస్ సిడిపిఓ. తేపర్తి దేవీరత్న పద్మావతి నేతృత్వంలోనూ మంగళవారం ఉదయం ప్రారంభించారు. కత్తిపూడి శిక్షణలో ముఖ్య అతిథిగా శంఖవరం మండల అతిథిగా విద్యాశాఖాధికారి సూరిశెట్టి వెంకటరమణ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి నిర్వహణలో విద్యా భోధన, పోషణ, ఆట పాటల మనో వికాసం పొందుతున్న చిన్నారుల్లో ఎక్కువ మంది అంగన్వాడీల్లోనీ పూర్వ ప్రాథమిక విద్య అనంతరం ప్రైవేటు పాఠశాలల్లో చేరుతున్నారని, ఇది సరికాదని, ఈ విధానాన్ని పూర్తిగా నివారించాలని వెంకటరమణ సూచించారు. ప్రభుత్వ సహకారంతో ప్రభుత్వ అంగన్వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసిన చిన్నారులు నూటికి నూరు శాతం కూడా ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లోనే విధిగా చేర్పించేలా తల్లి దండ్రులకు అవగాహన కల్పించి కల్పించి సఫలీకృతం కావాలని ఎమ్ఈఓ 1. సూరిశెట్టి వెంకటరమణ అంగన్వాడీ సిబ్బందికి పిలుపును ఇచ్చారు. అనంతరం ఎమ్ఈఓ 2 పి.గోవిందు మాట్లాడుతూ ముఖ్యంగా అట్టడుగు వర్గాలు, దివ్యాంగులు, బాలికల్లో ఉత్తమ అభ్యసన సామర్థ్యాలను తరగతులకు తగ్గట్టుగా అభివృద్ధి చేయడానికి సాల్ట్ పథకం బాగా ఉపకరిస్తుంది అన్నారు. కోవిడ్ కారణంగా బడులు మూతబడి ఈ వర్గాల పిల్లలు విద్యాభ్యసన సదుపాయాల్లేక సామర్థ్యాలను అందుకోలేక పోయారు. అంతకు ముందు నేర్చుకున్న పరిజ్ఞానాన్నీ కోల్పోయారు. ప్రభుత్వం దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆయా వర్గాల విద్యార్థులకు మేలు చేకూర్చే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును అమలు చేస్తోంది. వారికి మౌలిక సదుపాయాలు, డిజిటల్ అభ్యాసన వనరులు, ఆర్థిక ప్రోత్సాహకాలు అందించడం ద్వారా నాణ్యమైన విద్యా ప్రమాణాలు సాధించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయనున్నాయని ఆయన వివరించారు. కత్తిపూడిలో అంగన్వాడీ సూపర్ వైజర్లు బి.వెంకటరజని, వింజమూరి అరుణ కుమారి, మరో ఇద్దరు ఉపాధ్యాయులు దృశ్య, శ్రవణ మాధ్యమం ద్వారా తొలి రోజు శిక్షణను ఇచ్చారు. ఈ శిక్షణ ఇంకా నిరవధికంగా మరో 5 రోజులు పాటు కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో శంఖవరం మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాల (మెయిన్) ప్రధాన ఉపాధ్యాయుడు కుర్రే వేంకటేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## తునిలో కూటమి దిగజారుడు రాజకీయం

**- వైసీపీ మండపేట యువజన విభాగం కన్వీనర్ శ్రీకృష్ణ**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** తుని పురపాలక సంఘం వైస్ చైర్మన్ పీఠం కోసం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఎన్నికలు జరగకుండా కూటమి సర్కార్ చేస్తున్న కుట్ర రాజకీయాలకు వ్యతిరేకంగా మంగళవారం వైసీపీ మండపేట యువజన విభాగం అధ్యక్షులు చోడే శ్రీకృష్ణ ఛలో తుని కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతున్న తమను గొల్లప్రోలు చెక్ పోస్టు వద్ద పోలీసులు అడ్డుకున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి కురసాల కన్నబాబు, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ అనంతబాబు యువజన విభాగం జిల్లా కన్వీనర్ పిల్లి సూర్యప్రకాష్ తదితర నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారన్నారు. శ్రీ కృష్ణ మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ ఎలూరి సుధారాణి వద్దకు చేరుకుని సంఘీభావం తెలియ చేయనీయకుండా కూటమి నాయకులు పోలీసులతో వాళ్ళకి అనుకూలంగా చట్టాలను మలచుకోవడం దారుణమైన చర్యగా అభివర్ణించారు. కూటమి నాయకులకు మెజారిటీ లేకపోయినా వైస్ చైర్మన్ పదవి కోసం మూడు పర్యాయాలు వాయిదా వేసే విధంగా భయభ్రాంతులకు గురి చేయడం సమంజసం కాదని అప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరిస్తున్న ఈ కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రజలు చూస్తున్నారని తగిన బుద్ధి చెబుతారని శ్రీ కృష్ణ అన్నారు.కాకినాడ జిల్లా ఇంచార్జ్ మాజీ మంత్రి దాడిశెట్టి రాజాను కలసి తుని ఘటనపై తమ సంఘీభావాన్ని తెలిపిన కేదార్లంక వైస్సార్సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు పోలిశెట్టి గణేష్.

## పశు సంవర్ధక శాఖ ఉద్యోగుల సమావేశం



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** పశు సంవర్ధక శాఖ ఉద్యోగుల సమావేశం సహాయ సంచాలకులు ఓ.రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి రామచంద్రపురం, కె.గంగవరం, కాజులూరు మండలాల పరిధిలోని ఉద్యోగులతో పాటు, గోపాలమిత్ర లంతా హాజరయ్యారు. స్థానిక పశుసంవర్ధక శాఖ ఆసుపత్రి నందు జరిగిన ఈ సమావేశంలో ఉద్యోగుల పనితీరు, విధి విధానాలపై సహాయ సంచాలకులు ఓ.రామకృష్ణ మాట్లాడారు. ఈ మేరకు ఆయన గెజిటెడ్ అండ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వర్లుకి తమ శాఖ ఉద్యోగులు 50 మంది నుంచి వసూలైన సభ్యత్వ రుసుము 15 వేల రూపాయలు నగదును అందజేశారు. ఈ సమావేశంలో ఏడి రామకృష్ణ మాట్లాడుతూ సంఘ ప్రతిష్టతకు తాను ఎల్లప్పుడు కృషి చేస్తాన న్నారు. అనంతరం మాధవరపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగులంతా ఐక్యంగా ఉన్నప్పుడే తమ సమస్యలను పరిష్కరించు కోగలుగుతారని అన్నారు. తమ శాఖ ఉద్యోగుల ద్వారా నూటికి నూరు శాతం సభ్యత్వాలను నమోదు చేయించిన పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు రామకృష్ణను ఆయన ప్రశంసించారు. మిగిలిన శాఖల ఉద్యోగు లంతా వీరిని స్ఫూర్తి గా తీసుకుని ఉద్యోగుల సంఘం సభ్యులుగా చేరాలని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఉద్యోగులు తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం సంఘ సభ్యత్వాన్ని చెల్లించాలని ఆయన సూచించారు. అలాగే ఉద్యోగులంతా సంఘ బలోపేతానికి పాటుపడాలని ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు ఆదేశించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల నుంచి అధిక శాతం సభ్యత్వాలను చేర్పించడంలో సఫలీకృతమై నందుకు తాలూకా ఉద్యోగుల సంఘం నాయకులు పశుసంవర్ధక శాఖ ఏడి రామకృష్ణకు దుస్సాలువాతో చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఎన్జీవో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిక్కాల సూర్యారావు, కార్యదర్శి కె.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నైనాల శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి మాధవరపు కాశీ విశ్వేశ్వరరావు, ఇంకా గొల్లపల్లి కృష్ణ తదితర జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పేరాబత్తులను గెలిపించండి

**- ప్రత్తిపాడులో ఎన్.డి.ఎ.కూటమి నేతల ప్రచారం**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించాలని ఎన్డీఏ కూటమి శ్రేణులు ఓటర్లను కోరారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం శంఖవరం మండలంలోని కొంతంగి కొత్తూరు, కత్తిపూడి గ్రామాల్లో ఎన్డీఏ కూటమి పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని వీధి వీధిలోనూ ఇంటింటికీ తిరిగి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా టిఎన్ టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెన్నా ఈశ్వరుడు (శివ), ప్రత్తిపాడు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పర్వత సురేష్, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావులు మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరంనకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో యువకులకు ఉద్యోగ కల్పన ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, అటువంటి ప్రభుత్వానికి యువత అంతా అండగా ఉండాలని కోరారు. గత ఐదేళ్లుగా గాడి తప్పిన పాలనను చంద్ర బాబు ఇప్పుడే గాడిలో పెడుతున్నారని, భావి తరాల భవిష్యత్తు కోసం పనిచేస్తున్న నాయకత్వానికి ప్రతి ఒక్కరూ ఓట్ల మద్దతు ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందని, గ్రాడ్యుయేట్ ఓటర్లు అంతా ఎన్డీఏ కూటమికి పట్టం కట్టాలని కోరారు. అలాగే ప్రత్తిపాడు మండలం రాచపల్లిలోనూ ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మద్దతుగా ఎన్డీఏ కూటమి శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా నియోజవర్గ ప్రత్యేక పరిశీలకులు గంటా నూకరాజు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు తరలి వస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో రూపాయి పెట్టుబడి పెట్టడానికి కూడా ఎవరూ ముందుకు రాలేదని, జగన్ ప్రభుత్వం చేసిన అరాచకాలకు అందరూ భయపడేవారు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో స్వేచ్ఛాపూరిత వాతావరణం ఉందని, పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి తరలి వస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో 20,000,00 మంది నిరుద్యోగ యువకులకు ఉపాధి, ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, అటువంటి ప్రభుత్వానికి యువత అంతా అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు బుద్ధరాజు గోపిరాజు, ఉత్తర కంచి సర్పంచ్ మంతిన వెంకటరమణ, సీనియర్ నాయకులు గొంతిన సురేష్, యర్రా బత్తుల గోవింద నాయుడు, స్థానిక నాయకులు గాబు కృష్ణ, కేళంగి జనార్ధన్, కందా గోవిందు, బుర్రా వాసు, ఈగల దేవుడు, శరణం గోవిందు, కర్రి శివ గణేష్, శివరామకృష్ణ, ఎన్డీఏ కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమించిన ఆటోలపై స్పెషల్ డ్రైవ్


**98 ఆటోలు సీజ్**


**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** రోడ్డు ప్రమాదాలను నివారించే దిశగా ఎస్పీ బింధుమాధవ్ ఆధ్వర్యంలో నిబంధనలు అతిక్రమించిన ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 98 ఆటోలను సీజ్ చేసి పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ డ్రైవ్‌ను కాకినాడ ట్రాఫిక్- 1, 2 పోలీస్‌స్టేషన్ల సీఐలు ఎన్ రమేష్, డి.రామారావు ఆధ్వర్యంలో జరిగింది.

ఓవర్‌లోడ్ పాసింజర్స్, ఓవర్‌లోడ్ స్కూల్ చిల్డ్రన్, డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్ లేని ఆటోలు, ర్యాష్ డ్రైవింగ్, నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదాలకు కారణమవుతున్న ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించా రు. ఈ సందర్భంగా ట్రాఫిక్- 2 పోలీస్‌స్టేషన్‌లో అవగాహనా సదస్సుకు హాజరైన ఎస్పీ జి. బింధుమాధవ్ ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రైవర్లు అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి స్కూల్ పిల్లలను, పాసింజర్లను ఎక్కించ రాదన్నారు. ఎవరైనా ఆటో డ్రైవర్లు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

## అటుకుల మిల్లు పొగతో రోగాలపాలవుతున్నాం..

**- తొలగించి ఆదుకోవాలని కలెక్టరుకు ఫిర్యాదు**





**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లవరం కొమరగిరిపట్నం గ్రామం పూలతోట గ్రామంలో అటుకుల మిల్లు నుంచి వస్తోన్న పొగ వల్ల రోగాల పాలవుతు న్నామని స్థానిక ప్రజలు ఆరోపిస్తు న్నారు. పొగ వల్ల శ్వాసకోస వ్యాధులు వచ్చి ఇద్దరు మృత్యువాత పడ్డారని, మరికొంతమంది అనారోగ్యంతో ఆసుపత్రిపాలవుతున్నారని వాపోయారు. ఇప్పటికే గ్రీవెన్స్ సెల్ ద్వారా జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశామని, అయినా అధికారులు ఇంతవరకు చర్యలు తీసుకోలేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. పూలతోట ప్రాంతంలో సుమారు 30 కుటుంబాలు నివసిస్తుండగా అటుకుల మిల్లు నుంచి వస్తున్న పొగతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా పొగతో పాటు దుమ్ము, ధూళి వ్యాపించడంతో బయట కొంతసేపు కూడా నిలబడలేని పరిస్థితి తలెత్తుతుంది. నిభందలనకు విరుద్ధంగా నిర్వహిస్తున్న అటుకుల మిల్లును అక్కడి నుంచి తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మిల్లు నుంచి పొగ వల్ల ఇదే ప్రాంతానికి చెందిన పెనుమాల రాజకుమారి అనే మహిళ ఊపిరితిత్తుల వ్యాధి బారిన పడి మృతిచెందిందని పలువురు ఆరోపించారు. కిడ్నీ వ్యాధితో ఇంటి వద్దనే ఉన్న బిరుదుగంటి రామ్‌కుమార్ మిల్లు నుంచి వచ్చే పొగ పీల్చడంతో ఊపిరితిత్తుల అనారోగ్యం వాటిల్లి మృతిచెందాడని ఆ కుటుంబికులు ఆరోపించారు. ఇదిలా ఉంటే ఇటీవలే మల్లాడి మహాలక్ష్మి అనే మహిళ ఈ పొగ వల్లనే తీవ్ర అనారోగ్యం పాలయ్యిందని వాపోయారు. ప్రజల ఆర్యోగంతో చెలగాట మాడుతున్న అటుకుల మిల్లును ఇక్కడి నుంచి తొలగించాలని, లేకపోతే ఆందోళన బాట పడతామని స్థానికులు హెచ్చరించారు. కలెక్టరుకు ఫిర్యాదు చేసిన వారిలో మల్లాడి రాధాకృష్ణ, బిరుదుగంటి పల్లేశ్వరరావు, చిలకపాటి వేంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ప్రచారంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని రఘుదేవపురం గ్రామంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ఎన్డీఏ కూటమి అభ్యర్థి అయిన పేరా బత్తుల రాజశేఖర్ కు మొదట ప్రాధాన్యత ఓటు వేసి ఆయనను అఖండ మెజారిటీతో గెలిపించమని రుడా చైర్మన్ మరియు రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి కోరడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పరిశీలకులైన మాజీ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ ఎం.వి.వి.ప్రసాద్ (రాష్ట్ర కార్యదర్శి), రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు కొత్తపల్లి ఆశిష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



తెలుగు ప్రొఫెషనల్ వింగ్ (టిపిడబ్ల్యు) స్టేట్ ప్రెసిడెంట్

## పొడపాటి తేజస్విని కలిసిన పెందుర్తి అభిరామ్

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ (టి పి డబ్ల్యు) స్టేట్ ప్రెసిడెంట్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రియేటివిటీ అండ్ కల్చరల్ కమిషన్ చైర్ పర్సన్ పొడపాటి తేజస్విని ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ (మినిస్టర్) పెందుర్తి వెంకటేష్ తనయుడు పెందుర్తి అభిరామ్ మర్యాద పూర్వకంగా కలిసారు. త్వరలో రాజమండ్రిలో జరగబోయే కల్చరల్ యాక్టివిటీస్ గురించి వారితో చర్చించారు.



విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

# అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్

**- నెలకొల్పిన ఎస్.ఎం.ఎఫ్.జి ఇండియా క్రెడిట్**
**- పశు వికాస్ దినోత్సవం వేళ, బహుళ వేదికలో ఆందజేత**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతదేశంలోని 6వేదికలలో 517 మంది అభ్యర్థులు పాల్గొనగా "అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం(బహుళ వేదికలు)"కోసం ఎస్.ఎం.ఎఫ్.జి ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించడం ద్వారా చరిత్ర సృష్టించింది. కంపెనీ 7వ ఎడిషన్ పశు వికాస్ డే (పి వి డి)లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన అతిపెద్ద ఒకరోజు పశువుల సంరక్షణ శిబిరాలు ద్వారా ఈ మైలురాయిని సాధించారు. ఈ శిబిరాలు 16 రాష్ట్రాలలోని 500 ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించబడ్డాయి, దీనిద్వారా దాదాపు 1,90,000 మంది లబ్ధిదారులు (1,50,000 పశువులు మరియు 40,000 పశువుల యజమానులు) ప్రయోజనం పొందారు. భారతదేశంలో గ్రామీణ ప్రాంత జనాభాలో దాదాపు 65-70% మంది తమ జీవనోపాధి కోసం వ్యవసాయం లేదా వ్యవసాయ సంబంధిత కార్యకలాపాలపై ఆధారపడుతున్నారు. అందువల్ల,వారి జీవనోపాధి ఉత్పత్తి కార్యకలాపాలు మరియు ఆర్థిక శ్రేయస్సులో పశువులు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ విడదీయరాని బంధాన్ని గుర్తించి, ఎస్.ఎం.ఎఫ్.జి ఇండియా క్రెడిట్ 7వ ఎడిషన్ పశు వికాస్ దినోత్సవాన్ని "మేరా పశు మేరా పరివార్" అనే నేపథ్యంతో జరుపు కుంది, ఇది ఈ గ్రామీణ కుటుంబాల జీవితాల్లో పశువుల ప్రాముఖ్యతను పునరుద్ఘాటించింది. వార్షిక పి.వి.డి కార్యక్రమంలో 6,000 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు చురుకుగా పాల్గొన్నారు, ఇది గ్రామీణ సంక్షేమం పట్ల కంపెనీ నిబద్ధతను వెల్లడించింది. ఎస్.ఎం.ఎఫ్.జి ఇండియా క్రెడిట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్



మరియు మేనేజింగ్ డైరెక్టర్ శంతను మిత్రా మాట్లాడుతూ ఎస్.ఎం.ఎఫ్.జి ఇండియా క్రెడిట్ వద్ద, అర్థవంతమైన ప్రభావాన్ని సృష్టించే సామాజిక కార్యక్రమాల ను ప్రోత్సహించడం పట్ల మేము స్థిరంగా మా నిబద్ధత వెల్లడిస్తున్నాము. భారతదేశ వ్యాప్తంగా 1000o శాఖల నిర్వహణతో, మా ప్రాథమిక దృష్టి టైర్-2o ప్రాంతాలపై నిలిచింది, మా శాఖలలో దాదాపు 90% ఈ ప్రాంతాలలో వ్యూహాత్మకంగా ఏర్పాటు చేయబడ్డాయి. వాస్తవానికి, గత రెండు సంవత్సరాలలో, మేము దాదాపు 300 శాఖలను జోడించాము, అన్నీ టైర్-2o భౌగోళిక ప్రాంతాలలో ఉన్నాయి. సరైన ఉత్పత్తులు, ఆర్థిక పరిష్కారాలను అందించడం ద్వారా ఆర్థిక చేరికను ప్రోత్సహించడం మా లక్ష్యం, అది కమ్యూనిటీలకు వారి జీవిత చక్రంలోని ప్రతి దశలో వారికి సేవ చేయడానికి మాకు వీలు కల్పిస్తుంది. అంకితభావంతో బహుళ వేదికలలో అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం కోసం గిన్నిస్ ప్రపంచ రికార్డును సాధించడంలో తమ అత్యుత్తమ నిబద్ధత మరియు కృషిని ప్రదర్శించిన మా ప్రతి ఉద్యోగికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం పశు వికాస్ దినోత్సవం పశువుల సంరక్షణలో అంచనాలను అధిగమించడమే కాకుండా, భారతదేశంలోని బహుళ వేదికలలో ప్రత్యేక విజ్ఞాన సెషన్‌లను పరిచయం చేయటం నిజంగా సంతోషముగా ఉంది, ఇది మాకు గిన్నిస్ ప్రపంచ రికార్డును సంపాదించిపెట్టింది." అని అన్నారు. ఎస్.ఎం.ఎఫ్.జి ఇండియా క్రెడిట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ స్వామినాథన్ సుబ్రమణియన్ మాట్లాడుతూ "బహుళ వేదికలలో అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠాన్ని నిర్వహించి నందుకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ నుండి అందుకున్న గుర్తింపు ఎస్.ఎం.ఎఫ్.జి ఇండియా క్రెడిట్‌లోని ప్రతి ఒక్కరికీ గర్వించదగ్గ మరియు నిర్వచించదగిన క్షణం. ఒక కంపెనీగా, మేము అంతర్జాతీయ స్థాయిలో చరిత్ర పుస్తకాలలో మా పేరును లిఖించుకున్నాము. వినూత్నమైన , స్థిరమైన సామాజిక-ఆర్థిక కార్యక్రమాల ద్వారా మేము విస్తృతంగా సేవలందిస్తున్న సమాజాలను ఉద్ధరించడానికి కృషి చేయడం కొనసాగించాలనే విశ్వాసాన్ని ఇది ఇస్తుంది. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో ప్రపంచ రికార్డును నెలకొల్పడం గ్రామీణ సంక్షేమం పట్ల మా అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుంది మరియు వారి జీవితంలోని పలు దశలలో మా ఆర్థిక పరిష్కారాల ద్వారా ఆర్థిక అవకాశాలను అందించడం ద్వారా సమాజాలను శక్తివంతం చేయటం కొనసాగించడానికి మమ్మల్ని ప్రేరేపిస్తుంది" అని అన్నారు. ప్రపంచ రికార్డులను సాధించడంలో దాని గొప్ప వారసత్వంపై ఆధారపడి, ఒకే రోజులో అతిపెద్ద పశువుల సంరక్షణ శిబిరాలను నిర్వహించినందుకు, గతంలో పశు వికాస్ దినోత్సవాన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, బెస్ట్ ఆఫ్ ఇండియా రికార్డ్స్ మరియు వరల్డ్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించాయి.

## ఫాదర్ రూబేన్ జాషువా పర్యవేక్షణలో బిలీవర్స్ ఈస్టన్ చర్చ్ నందు క్రిస్టియన్ ఫాదర్స్ ప్రత్యేక కూడిక




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామం నందు రాజమహేంద్రవరం డయాసిస్ సెక్రటరీ రెవరెండ్ ఫాదర్ ఆనంద్ కుమార్ అధ్యక్షతన డీకన్ ఫాదర్ వై రూబిన్ జాషువా పర్యవేక్షణలో బిలీవర్స్ ఈస్టన్ చర్చ్ నందు క్రిస్టియన్ ఫాదర్స్ ప్రత్యేక కూడిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఢిల్లీ,చెన్నై ఆర్చ్ బిషప్ హెచ్ ఇ జాన్ మోర్ ఐరేనిష్ ఎపిస్కోపా హాజరై దైవజనులకు ముఖ్య సూచనలను తెలియజేశారు. ఈ నేపథ్యంలోనే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులకు బిషప్ హెచ్ ఇ జాన్ మోర్ ఐరేనిష్ ఎపిస్కోపా తెలియజేస్తూ బిలీవర్స్ ఈస్ట్రాన్ చర్చ్ కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు. రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో పేదలకు,వృద్ధులకు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలియజేశారు. నీటి అవసరత ఉన్నవారికి బోర్ వెల్స్ వంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. దైవ సూచనలు సక్రమమైన మార్గంలో ప్రజలకు అందించేలాగున తగిన సలహాలు సూచనలకు దైవజనులకు తెలియ జేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ప్రొవిషనల్ ఎవరెండ్ ఫాదర్ మెహెజ్కేల్, రాజమండ్రి ప్రొవిషనల్ రెవరెండ్ ఫాదర్ ప్రభాకర్, రాజమండ్రి లీడర్ డి కెన్ ఎఫ్రాయ్, కోరుకొండ ఫెలోషిప్ లీడర్ డి కెన్ కె విజయకుమార్, నఓరసాపురం ప్రొవిషనల్ రెవరెండ్ ఫాదర్ జి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పేరాబత్తులను అఖండ మెజార్టీతో గెలిపించండి-బత్తుల


### -పలు గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు పేరాబత్తుల రాజశేఖర్ కు వేసి రాష్ట్ర ప్రగతి పదంలో భాగస్వాములు కావాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని గాడాల, మధురపూడి గ్రామాలలోని గ్రామాల్లో సచి వాల యాలు, ఎంపీపీ పాఠశాలలు, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లోని పట్టభద్రులను కలిసి శాసనసభ్యులు బత్తుల మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఉన్నతుడు విద్యావంతుడు పేరాబత్తుల రాజశేఖర్ ని గెలిపిస్తే శాసనమండలిలో మన సమ స్యలపై గళం విప్పి మన సమస్య లను పరిష్క రిస్తాడన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల కంటే మిన్నగా అధిక మెజార్టీ ఇచ్చి, ఎన్డీఏ కూటమి సత్తా చాటాల న్నారు. రాష్ట్ర అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పేరాబత్తుల వారాధిగా నిలు స్తాడ న్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జన సైనికులు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్వారీ గోతులపై నిర్లక్ష్యం వహిస్తున్న మైన్స్ ఎ.డి.

**- కోర్టు ధిక్కరణ కేసు పెడతాం**
**- క్వారీ ప్రాంత భారతీయుడు బర్రే కొండబాబు హెచ్చరిక**
**- క్వారీ గోతులు పూడ్చాలని డిమాండ్ చేస్తూ మైన్స్ ఎడి కార్యాలయం వద్ద బత్తిన సుబ్బారావు సేవాసమితి ధర్నా**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి సుబ్బారావునగర్, సింహాచలనగర్,సున్నంబట్టి లేఅవుట్ రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న క్వారీ గోతులను వెంటనే పూడ్చాలని డిమాండ్ చేస్తూ బత్తిన సుబ్బారావు సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం మైన్స్ ఎ.డి.కార్యాలయంవద్ద క్వారీ ప్రాంత ప్రజలు ధర్నా నిర్వహించారు. బత్తిన సుబ్బారావు సేవా సమితి గౌరవాధ్యక్షుడు,రాజమండ్రి నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్,క్వారీ ప్రాంత భారతీయుడు బర్రే కొండబాబు సారధ్యంలో ప్రజలు ఈఆందోళన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు యువకులు,పెద్దలు క్వారీ గోతులు వెంటనే పూడ్చాలని, మైన్స్ ఎ.డి.దిగిరావాలని నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా బర్రే కొండబాబు మాట్లాడుతూ క్వారీ గోతులు పూడ్చాలనిఎన్నో ఏళ్ళ క్రితం హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా మైన్స్ విభాగం అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరిస్తున్నారని మండిపడ్డారు. ఏళ్ళతరబడి మైన్స్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రమాదకర క్వారీ గోతుల్లో పడి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన చెందారు. క్వారీ గోతుల్లో నిలిచిన నీటిలో దోమలు పెరిగి స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. సుమారు 100 ఎకరాల క్వారీ గోతుల భూమి,ఆ గోతుల్లో 120 అడుగుల లోతున నిలువ నీరు ఉందని పేర్కొన్నారు. నగరం నడిబొడ్డున ఉన్న క్వారీ గోతుల సమస్యను పరిష్కరించేందుకు మైన్స్ విభాగం అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని ధ్వజమెత్తారు. హైకోర్టు ఆదేశాలు ఉల్లంఘించి ఏళ్ళతరబడి నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్న మైన్స్ ఎ.డి.పై కోర్టు ధిక్కరణ కేసు పెడతామని కొండబాబు హెచ్చరించారు. తక్షణ చర్యలు చేపట్టకపోతే త్వరలో జాతీయ రహదారి దిగ్బంధనం కార్యక్రమాన్ని కూడా చేపడతామని ఆయన తెలిపారు. మైన్స్ ఎ.డి. అందుబాటులో లేకపోవడంతో ఆఫీసు సూపరింటెండెంట్ కు బర్రే కొండబాబు వినతిపత్రం అందజేశారు. ధర్నా కార్యక్రమంలో తోణింగి చలపతి, తోణింగి సతీష్, తోణింగి శివ,లావేటి కామేశ్వరరావు, తోణింగి రామకృష్ణ, తోణింగి నాగరాజు, పొన్నాడ గవర య్య, గారా నూకరత్నం, బలగం రాజవేణి, బత్తిన సుశీల, జె.లక్ష్మీనారాయణ, కాంద్రేగుల నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## తుని వైస్ చైర్మన్ దక్కించుకోడానికి కూటమి దుశ్చర్యలు

**- అసలు ఒక్క కౌన్సిలర్ గెలవకుండా దొడ్డిదారి యత్నాలు**
**- వైసిపి శ్రేణులను అడ్డుకోవడం శోచనీయం**
**- జక్కంపూడి రాజా**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తుని మున్సిపాల్టీలో కూటమి నుంచి ఒక్కరు కూడా లేనప్పటికీ వైస్ చైర్మన్ ని దక్కించు కోడానికి దొడ్డిదారి ప్రయత్నాలు చేయడం శోచనీయమని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు జక్కంపూడి రాజా వ్యాఖ్యానించారు. రాష్ట్ర మాజీ మంత్రి దాడిశెట్టి రాజాపై దాడికి నిరసనగా వైఎస్ఆర్సీపీ నేతలు చలో తుని కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులపై మంగళవారం రాజమహేంద్రవరంలో ఆయన స్పందించారు. జక్కంపూడి రాజా మాట్లాడుతూ అక్కడ 30మంది కౌన్సిలర్లకు గాను అందరూ వైసిపి నుంచి గెలిచారే తప్ప తెలుగు దేశం, జనసేన, బిజెపి లనుంచి ఒక్కరు కూడా గెలవలేదని ఆయన గుర్తుచేసారు. ఒక పక్క కౌన్సిలర్లను భయపెట్టడం, బెదిరించడం, ద్వారా అసలు ఎన్నిక జరక్కుండా చేయడం దారుణమన్నారు. దీనికి తోడు మాజీ మంత్రి దాడిశెట్టి రాజాపై దాడికి తెగబడ్డం ఎంతవరకు సమంజ సమని ఆయన ప్రశ్నించారు. దాడిశెట్టి రాజాకు అండగా నిలవాలన్న ఉద్దేశ్యంతో చలో తుని పిలుపునిస్తే అడ్డుకోవడం శోచనీయమన్నారు. కిడ్నప్ లు, రేప్‌లు, మహిళలపై దాడులు వంటి ఘటనలపై పోలీసులు దృష్టి సారించకుండా స్థానిక సంస్థలను గుప్పెట్లో పెట్టుకోవాలనుకునే పార్టీలకు కొమ్ము కాయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అధికారం అనేది ప్రజలకు మేలు చేయ డానికి, అభివృద్ధి కార్యక్రమాలు కొనసా గించాలే తప్ప అక్రమాలకు వేదిక కాకూడదని అన్నారు. ఇలా దొడ్డిదారిన అధికారం దక్కించు కోవాలనే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని జక్కంపూడి రాజా అన్నారు. వైసిపి నుంచే కాకుండా ప్రజల నుంచి తీవ్ర నిరసన వస్తుందని ఆయన హెచ్చరించారు.

# జాలిమూడి పంచాయతీ పరిధిలో పుట్టగొడుగుల్లా అక్రమ కట్టడాలు

## షోకాజ్ నోటీసులతో సరిపెట్టుకున్న మండల, పంచాయతీ





**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** గ్రామ స్వరాజ్యం కోసం పంచాయతీ పాలకమండళ్ళకు విశేషమైన అధికారాలిస్తే వారేమో ఇరిగేషన్ మరియు పంచాయతీ భూమి అయినా గాని అక్రమ కట్టడాలుగా జాలిమూడి గ్రామపంచాయతీ నాయకులు ప్రోత్సహించడం పరిపాటిగా మారిందని నేటి కూటమి నాయకులు ఆరోపిస్తున్నారు. అత్యున్నత ప్రజా ప్రతినిధులకు లేని చెక్‌పవర్‌ను సర్పంచ్,ఉప సర్పంచ్‌లకు కట్టబెడితే ఇక్కడ ప్రజలకు జరిగిన న్యాయం ఏముందని స్థానికులు ఆరోపిస్తున్నారు. జాలిమూడి పంచాయతీ సర్పంచ్ వ్యవహరిస్తున్న తీరు ఇందుకు నిదర్శనంగా నిలుస్తుందని పలువురు అంటు న్నారు. ఇక్కడ నిర్మాణ అనుమతుల జారీలో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. పంచాయతీ అను మతులు లేకుండానే అక్రమ లేఅవుట్లను ఏర్పాటు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గత పాలనలో నాయకులు ఖాళీ స్థలం ఉంటే చాలు నచ్చినవారికి అనుమతులు ఇచ్చేసారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలో సర్వే నంబర్లు 9,10,15 లలో భవనము మరియు మతపరమైన కట్టడము మరియు టీ టైం నిర్వహణ చేయుట అనుమతులు లేవని మండల అధికారులు తెలియజేసినప్పటికీ ఈ కట్టడాలు ఏమాత్రం ఆగలేదని పలువురు అంటున్నారు. మూడుసార్లు నోటీసులు జారీ చేయడం జరిగిందని పంచాయతీ సిబ్బంది తెలియచేస్తున్నారు. పంచాయతీ పరిధిలోని రోడ్డు మరియు భవనముల శాఖ రోడ్డు ప్రక్కనగల నీటిపారుదల శాఖ ఏటిగట్టును ఆనుకుని ఉన్న స్థలము సర్వేనెంబర్ 15 లో పోదేటి లక్ష్మయ్య భవనము కట్టడానికి ఎటువంటి అనుమతులు లేవని అధికారులు తెలియజేస్తున్నారు. మొదటి నోటీసు పంపించిన తర్వాత నోటీస్ కు సమాధానం ఇవ్వకుండా కొంతకాలం విరామం ప్రకటించి మరలా అక్రమ కట్టడాల నిర్మాణం చేపట్టారని అధికారులు తెలియజేస్తున్నారు. చట్ట వ్యతిరేకంగా నిర్మించిన కట్టడాలను అక్రమ నిర్మాణాల క్రింద భావించి తొలగించబడునని పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఈ కట్టడాలు ఎప్పటికైనా ఈ స్థలాలు మీకు సంక్రమించవని ఈ అక్రమకట్టడదారులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఘర్షణ పూరితంగా వ్యవహరిస్తున్నందున మండల రెవెన్యూ అధికారికి మరియు మండల సర్వేర్ కు తగిన వినతి పత్రాన్ని అందించడం జరిగిందని పంచాయతీ సిబ్బంది తెలియజేస్తున్నారు. ఇదిలా ఉండగా అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు నోటీసులతోనే సరిపెట్టు కున్నారని మండలంలో గత కొన్నేళ్లుగా జిల్లాస్థాయి, డివిజన్ స్థాయి అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలు పంచాయతీల పరిధిలో అక్రమ కట్టడాలు,పంచాయతీ లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణానికి అనుమతుల జారీలో అవకతవకల జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ స్పందించాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. ఏది ఏమైనా సీతానగరం మండల వ్యాప్తంగా ఇప్పటికే వందల స్థాయిలో ఏటిగట్టుని ఆనుకొని ఏర్పడిన అక్రమ కట్టడాలను తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### దాడిశెట్టి రాజా పై

## దాడి దారుణం

**- టిడిపి దిగజారుడు రాజకీయం తిప్పి కొడతాం..**
**- కూటమి ప్రభుత్వంపై జక్కంపూడి గణేష్ ఆగ్రహం**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు దాడిశెట్టి రాజా పై టిడిపి శ్రేణులు తునిలో దాడి చేయడం దారుణమని వైసిపి యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడికి నిరసనగా మంగళవారం చలో తుని కార్యక్రమానికి పిలుపునివ్వడంతో జక్కంపూడి గణేష్ ను పోలీసులు తుని వెళ్లకుండా అడ్డుకున్నారు. స్థానిక జియన్ రోడ్ లో ఉన్న ఆయన కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తుని మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని దక్కించు కోవాలని ఉద్దేశంతో టిడిపి అక్రమాలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. ఎన్ని రకాలుగా వైసీపీ శ్రేణుల్ని భయపెట్టాలని ఇబ్బంది పెట్టాలని చూసిన భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. టీడీపీకి మెజార్టీ లేకపోయినా వైస్ చైర్మన్ పదవిని దక్కించు కోవాలని దురాలోచన చేయడం సరికాదన్నారు. కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసి ఇబ్బంది పెట్టి లాక్కోవాలని ప్రయత్నించడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి దాడిశెట్టి రాజాకు రక్షణ కల్పించకుండా అధికార యంత్రాంగం, పోలీసులు వ్యవహరించడంపై మండి పడ్డారు. తిరిగి తప్పుడు మార్గంలో దాడిశెట్టి రాజా పైనే కేసులు నమోదు చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. దాడిశెట్టి రాజా తునికి మాత్రమే పరిమితం కాదని,ఉభయ గోదావరి జిల్లాల్లో ఆయన అనుచరులు, అభిమానులు చాలా మంది ఉన్నారన్నారు. జరుగుతున్న పరిణా మాలను ప్రజలందరూ గమనిస్తున్నారని సరైన సమయంలో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. వైయస్సార్ స్ఫూర్తి..జగన్ ధైర్యంతో వైసిపిని ముందుకు నడిపించడానికి,మళ్లీ అధికా రంలోకి తేవడానికి కృషి చేస్తామన్నారు. మా నినాదం ఒక్కటేనని జై జగన్ అంటూ కట్టె కాలే వరకు వైసిపిలోనే కొనసాగుతామన్నారు. తమను వైసీపీ నుంచి దూరం చేయాలనే ఆలోచన చేయడం హాస్యాస్పదంగా ఉందని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతోందని, దీనికి ప్రజలే సరైన సమయంలో సమాధానం చెబుతారని పేర్కొన్నారు. పోలీసులు కూడా టిడిపి కార్యకర్తలు మాదిరిగా పచ్చ చొక్కాలు వేసుకున్నట్టుగా విధులు నిర్వహణ చేయడం పై ఆలోచన చేసుకోవాలని హితవు పలికారు. తమకు ఒకరోజు వస్తుందని అప్పుడు గట్టి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం తీరుపై గణేష్ తీవ్రంగా మండిపడ్డారు. ఆయన వెంట వైసీపీ నాయకులు అరుణ్ జేకే, రాయుడు రాకేష్, అడపా అనిల్, కోడి కోట, తగరం సోము, నల్లం రాజేష్, గొట్టిముక్కల రాజు, బాలాజీ రెడ్డి,కురుమెల్లి స్వరూప్ తదితరులు ఉన్నారు.

## డీఎస్సీ కోచింగ్,సివిల్స్ కోచింగ్ సెంటర్స్ ఏర్పాటు చెయ్యాలి

**- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు అందజేసిన ఆదివాసి జేఏసీ నాయకులు.**



**దేవీపట్నం,విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజుల్లా, రంపచోడవరం నియోజకవర్గం, రంపచోడవరం,చింతూరు ఐటిడిఏల పరిధిలో ఆదివాసి నిరుద్యోగ పట్టభద్రులకు డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, సివిల్స్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, ఎస్టి బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ఏజెన్సీ ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ ప్రకటించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వినతిపత్రం అందజేస్తామని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,యలగాడ నాగేశ్వరావు, మడ కం చంద్ర రావు దొర,తాటి వెంకన్న దొర,కొమరం రాంబాబు దొర తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదు లలిత కళాతోరణంలో అవారు, సన్మానం పొందిన శ్రీ మహతి విద్యార్థులు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డ్స్ ఒలింపియాడ్ ఎగ్జామ్ రిజల్ట్స్ లో చేకూరి అశ్వత్ వర్మ 3 ఐఐటి, స్టేట్ 4 ర్యాంకు మరియు డిస్టిక్ ఒకటో ర్యాంకు ఆకుల మోహన్ వీరేంద్ర ,3 ఐటిఐ స్టేట్ 4 ర్యాంకు మరియు డిస్టిక్ ఒక ర్యాంకు మొత్తం ఇద్దరూ హైదరాబాదులో ఈనెల 16వ తేదీన లలిత కళాతోరణం లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సినీ యాక్టర్ రావు రమేష్ మరియు తెలంగాణ మినిస్టర్ తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అవార్డు పొంది మరియు ఘనంగా సత్కరించారని కరస్పాండెంట్ ఏ శ్రీనివాస్ తెలియజేశారు. తమ విద్యార్థులు స్టేట్ ర్యాంకులు మరియు సత్కారం పొందారని ఒలింపియాడ్ విద్యలో ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఈ విజయాలు సాధించామని ఐఐటి అకాడమిక్ డైరెక్టర్ ఏ ఎస్ రాంప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై కిరోన్ ముఖ్య అతిథునిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను, స్టాఫ్ ను అభినందించారు.





## మహిళలు అక్షరాస్యత కలిగి ఉండాలి : ఎస్సై రమేష్.



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** చదువుకున్న మహిళలు ఏ ఇంట్లో ఉంటే ఆ ఇంటి తో పాటు గ్రామం, బాగుపడుతుందని చింతూరు యస్ ఐ రమేష్ పేర్కొన్నారు. చింతూరులోని శాపిడ్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసిన అన్ని రంగాల్లో మహిళలు లీడర్ షిప్ సాధించడం అనే అంశం పై యస్ ఐ మాట్లాడారు. చదువుతో అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు గురించి, బాల్య వివాహాలు , మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై సోదాహరణంగా వివరించారు. అలాగే మహిళలు మావోయిస్ట్ భావ జాలం పై మొగ్గు చూపగూడదని, వారికి సహక రించకూడదని, వారికి సహకరిస్తే నేరస్తులు అవుతారని అన్నారు. మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. స్త్రీల వ్యాధులు వాటి నివారణ గూర్చి ప్రభుత్వ వైద్యశాల గైనకాలజిస్ట్ వెంకటరమణ మాట్లాడారు. పొదుపు పథకాలు, డిపాజిట్లు గూర్చి ఎస్బిఐ ఎర్రంపేట మేనేజర్ ప్రసన్న కుమార్ మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో శాపిడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ అహ్మద్ అలీ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్ర మానికి చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు

## కస్తూరిభా పాఠశాల ను సందర్శించిన అల్లూరి జిల్లా ఏ పి సి





**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా చింతూరు కస్తూరిబా బాలికల పాఠశాల ను జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ స్వామినాయుడు మంగళవారం సందర్శించారు. పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థినులకు భోజనం మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని విద్యార్థినులకు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఉదయం అల్పాహారం సమయంలో విద్యార్థినులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు.అలాగే పెరిగిన పేర్మాష్ట్ ప్రకారం మెనూ పెడుతున్నారా లేదా అంటూ ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. అదే విదంగా పదవ తరగతి,ఇంటర్ విద్యార్థినులకు పరీక్షల పై అవగాహన కల్పించారు సరైన మెలుకువలు తెలిపారు.అలాగే పాల్ ల్యాబ్స్,అదనపు తరగతి గదులను గురుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.
భోధన మరియు బోధనేతర సిబ్బంది కి తగు సూచనలు చేశారు.కస్తూరిబా పాఠ శాల ను అన్ని రంగాల్లో ముందుండేలా అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారినీ రమాదేవి, ఉపాధ్యా యిని లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రుల ప్రయోజనాలు కాపాడే వ్యక్తి రాజశేఖర్

- పట్టభద్రులంతా రాజశేఖర్ కు మద్దతుగా నిలవాలి
- ఎటపాకలో విస్తృతంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** పట్టభద్రుల ప్రయోజనాలు కాపాడే వ్యక్తి పేరబత్తుల రాజశేఖర్ అని టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు పేర్కొన్నారు. పట్టభద్రులంతా తమ మొదటి ప్రాధా న్యత ఓటుతో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా నిలిచి గెలి పించాలని ఎటపాక తెలుగు తమ్ముళ్లు పట్ట భద్రుల ఓటర్లను అభ్యర్థించారు. టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు, రంపచోడవరం ఎమ్మెల్సీ ఎన్నికల ఏసి బాచినేని శ్రీ కాంత్, తెలుగు యువత నాయకులు పాటి సంపత్ కుమార్ తదితర టిడిపి శ్రేణులతో మంగళవారం పట్టభద్రుల ఇండ్లకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ఓట్లను అభ్య ర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరు ద్యోగ సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి రాజ శేఖర్ అని, ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే పట్ట బద్రుల ప్రయోజనాలు కాపాడుతారని, వారి సమ స్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారని అ న్నారు. ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్య ధిక శాతం ఓట్లతో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో వార్డు మెంబర్ అలవాల వెంకట రావు, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, మాజీ ఎంపీ టీసీ సరిహద్దు వెంకన్న, దాడి రామకృష్ణ, పాల డుగు నవీన్, దుద్దుకూరు రాము, సద్దెనపు సత్యానా రా యణ, దాడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు మిలీషియా కమాండర్ లొంగుబాటు

- రంపచోడవరం ఓఎస్డీ జగదీష్ ఆడహళ్లి ఎదుట
- లొంగిపోయిన మావోలకు ప్రభుత్వం చేయూత



**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** నిషేధిత సిపిఐ మావోయిస్టు గొంపాడ్ ఆర్పీసీ మిలీషియా కమాండర్ మడకం రామ మంగళవారం ఎటపాక పోలీసు స్టేషన్ లో రంపచోడవరం ఓఎస్డీ జగదీష్ ఆడహళ్లి ఎదుట లొంగిపోయాడు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓఎస్డీ జగదీష్ ఆడహళ్లి వివరాలు వెల్లడించారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం , సుకుమా జిల్లా , మైత పంచాయతీ , గొంపాడ్ గ్రామానికి చెందిన మడకం రామ 2014లో 14 సంవత్సరాల వయస్సులో సిపిఎం కమాండర్ దీర్ఘో భీమా , మిలీషియా సభ్యుల ప్రేరణతో బాలల సంఘం లో జాయిన్ అయ్యాడని తెలిపారు. 2018లో సోలంపల్లి ఎల్.ఓ.ఎస సభ్యుడిగా నియమింపబడ్డాడని పేర్కొన్నారు. ఆ సమయంలో బిజిఎల్ ఆయుధంతో పాటు 12 సెల్లులు కేటాయించారని అన్నారు. 2019 , 2021 సంవత్సరంలో బేజ్జి పోలీసు స్టేషన్ ఎదుట పోలీసులను హతమార్చాలనే ఉద్దేశ్యంతో జరిపిన దాడిలో ఇద్దరు పోలీసులు మరణించారని , ఈ ఘటనలో తాను పాల్గొన్నాడని తెలిపారు. అదే సంవత్సరం ఎర్రబోరు అటవీ ప్రాంతంలో 7 లారీలను దగ్ధం చేసిన మరో ఘటనలో ఇతను పాల్గొన్నాడని తెలిపారు. 2023లో వేలిపోచ గ్రామశివారులో రెండు టాటా మ్యాజిక్ లు దగ్ధం చేసిన ఘటనలో , అదే సంవత్సరం పోలీసులను హతమార్చాలనే ఉద్దేశ్యంతో మిలీషియా సభ్యులతో ఐఈడిలు అమర్చిన ఘటనలో పాల్గొన్నాడని పేర్కొన్నారు. 2024లో కుంట పోలీసు స్టేషన్ పరిధిలో ఎన్నికల పోలింగ్ బూత్ మీద కాల్పులు జరిపిన ఘటనలో పాల్గొన్నాడని, మావోయిస్టు సిద్ధాంతాలకు విసిగిపోయి, మావోయిస్టులలో ఆదరణ తగ్గి , మావోయిస్టు పార్టీ వీడి సాధారణ జీవితం గడపాలని, జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్నట్టు తెలియజేశారు. మావోయిస్టు పార్టీ వీడిన వారికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నపరాజు , సీఆర్పీఎఫ్ అధికారులు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టులో కేంద్రం నుంచి కౌంటర్ వేయించాలి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర విభజన తీరుపై తాను సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్ పై కేంద్రం నుంచి అఫడవిట్ వేయించడంతో పాటు జగన్ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం వేసిన అఫడవిట్ ని కొనసాగిస్తూ ప్రభుత్వం వాదనలు వినిపించేలా చేయాలనీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ కుమార్ విజ్ఞప్తి చేసారు. అన్యాయంగా ఎపి విభజన బిల్లు ఆమోదం పొందిన నాటి నుంచి పార్లమెంట్ లో చర్చకు నోటీసు ఇవ్వాలని కోరుతూనే ఉన్నాయని, 2014లో అధికారంలోకి వచ్చిన చంద్ర బాబుకి , 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ కి కూడా ఈమేరకు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆయన అన్నారు. ప్రతియేటా ఇదే తేదీన ప్రెస్ మీట్ పెట్టి మనకు జరిగిన అన్యాయంపై పార్లమెంట్ లో చర్చ జరిపించాలని కోరుతూనే ఉన్నానని ఆయన గుర్తుచేశారు. పార్లెమెంట్ తలుపులు మూసేసి, అన్యాయంగా విభజన బిల్లు ఆమోదించి నేటికీ 11ఏళ్ళు పూర్తయిన సందర్భంగా స్థానిక ప్రకాశం నగర్ ధర్మంచర హాలుపైన గల బుక్ బ్యాంకులో మంగళవారం అల్లు బాబి తో కల్సి ఏర్పా టుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి కావడం, కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయేకు కీలక మద్దతుగా ఉన్న పవన్ కళ్యాణ్ వలన ఫలితం ఉంటుందని, పైగా ఇదే తగిన సమయమని భావిస్తున్నానని ఉండవల్లి అన్నారు. ఇప్పటికే గత డిసెంబర్ లో పవన్ కి లేఖ రాసానని ఆయన గుర్తుచేశారు. రాష్ట్ర విభజన అన్యాయం చేసారని సాక్షాత్తూ ప్రధాని మోడీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పలు సందర్భాల్లో పార్లమెంట్ ఉభయ సభల్లో వ్యాఖ్యానించారని ఉండవల్లి గుర్తుచేస్తూ, అందుకే పార్లమెంట్ లో నోటీసు ఇస్తే తగిన చర్చ జరిగి మనకు జరిగిన అవమానానికి కనీసం ఊరట కలుగు తుందని ఆయన అన్నారు. విభజన బిల్లు వెనక్కి

- జగన్ హయాంలో వేసిన కౌంటర్ కి కొనసాగింపు చర్యలుండాలి
- కేంద్రం నుంచి ఏపీకి రావలిసిన రూ 74 వేల 542 కోట్లు రాబట్టాలి
- అధికారంలో భాగస్వామిగా ఉన్న పవన్ కళ్యాణ్ సాధించే సమయం ఇదే
- మనకు జరిగిన అవమానంపై పార్లమెంట్ లో చర్చ జరిపించాలి
- నేను స్వచ్ఛంద రాజకీయ విరమణ తీసుకున్నాను
- ఏ పార్టీలో చేరను .. పార్టీ రాజకీయాల్లో పనిచేయలేను
- విభజన బిల్లుకి 11ఏళ్ళయిన నేపథ్యంలో ఉండవల్లి ప్రెస్ మీట్

తీసుకోమని అడగడం లేదని ఆయన స్పష్టం చేస్తూ, చేసిన విధానం తప్పని ఒప్పుకుంటే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఉంటాయని ఆయన అన్నారు. సుప్రీంకోర్టులో తాను దాఖలు చేసిన పిటిషన్ ఇంకా నడుస్తూనే ఉందని, అయితే ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం కనీసం కౌంటర్ దాఖలు చేయలేదని ఉండవల్లి ప్రస్తావించారు. పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకుంటే కేంద్రం నుంచి కౌంటర్ దాఖలు చేయించవచ్చని ఆయన అన్నారు. 2018ఫిబ్రవరి 18న పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేసిన ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ, కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిన బకాయిలు రూ. 74, 542 కోట్లుగా లెక్క తేల్చిందని ఉండవల్లి గుర్తుచేసారు. కమిటీలో ఐ ఏ ఎస్ విశ్రాంత అధికారులు పద్మనాభయ్య ,ఐ వై ఆర్ కృష్ణారావు, జయప్రకాశ్ నారాయణ తదితర ఉన్నారని అన్నారు. అలాగే 2018 జులై 16న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి లోక్ సభలో జరిగిన అఘాయిత్యం గురించి వివరించాను. నేను చూపించిన లోక్ సభ రికార్డులను పరిశీలించిన చంద్రబాబు నా వాదనతో ఏకీభవించి, లోక్ సభలో ఈవిషయం చర్చించేందుకు నోటీసు ఇవ్వాలని, అలాగే సుప్రీంకోర్టులో రాష్ట్రం తరుపున అఫిడవిట్ దాఖలు చేయాలని నిర్ణయించారు. కారణాల మైనప్పటికీ అవి అమలు కాలేదని ఆయన పేర్కొన్నారు. 2019 జనవరి 29న విజయవాడలో స్వ యంగా తాను ఏర్పాటు చేసిన సమావేశానికి వైఎస్సార్సీపి, మార్క్సిస్టు పార్టీలు తప్ప మిగిలిన ముఖ్యమైన పార్టీలకు చెందిన



నాయకులంతా హాజరయ్యారని, ముఖ్యంగా జనసేన పార్టీ అధ్యక్ష హోదాలో పవన్ కళ్యాణ్ స్వయంగా హాజరవడంతో సమావేశం ప్రాము ఖ్యత సంతరించుకుందని ఉండవల్లి గుర్తుచేశారు. 2019 ఎన్నికల తరువాత ఎవరు అధికారంలోకి వచ్చినా, మనకు జరిగిన అన్యాయం విషయమై పార్లమెంటులో చర్చిం చాలని, సుప్రీంకోర్టులో ప్రస్తావించాలని ఆ రోజున సమావేశంలో తీర్మానించు కున్నా మన్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీపి అధికారంలోకి వచ్చింది. వెంటనే నేను ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికిఒక లేఖ రాశానని ఆయన పేర్కొన్నారు. 2022 నవంబరు 28న సుప్రీంకోర్టులో ఎపి ప్రభుత్వం తరపున కోర్టుకు హాజరైన సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ వాదిస్తూ, ఈకేసును ఇక మూసివేయాలని కోరారని,. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున హాజరైన న్యాయవాది ఈవిధమైన వాదన చేయడం విస్మయానికి గురిచేసిందని, అయితే 2023 ఫిబ్రవరి 23న న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విభజన వల్ల జరిగిన నష్టాలన్నీ వివరిస్తూ, తన వాదనను బల పరుస్తూ కౌంటర్ దాఖలు చేసిందని ఉండవల్లి వివరించారు. అయితే పార్లమెంట్ లో చర్చకు జగన్ సర్కార్ నోటీసు ఇవ్వలేక పోయిం దన్నారు. ఎలాంటి మచ్చ లేని పవన్ కళ్యాణ్ తలచుకుంటే, మన రాష్ట్రానికి రావా ల్సినవి రాబట్టుకోవడానికి, జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ఇదే సరైన సమయమని ఉండవల్లి అన్నారు.

## అదనపు కమిషనర్ పివి రామలింగేశ్వర్ ను కలిసిన ఎస్సీ, ఎస్టీ నాయకులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మంగళవారం ఉదయం స్థానిక రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అదనపు మున్సిపల్ కమిషనర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పీ.వీ రామలింగేశ్వర్ ను ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు కోరుకొండ చిరంజీవి ఆధ్వర్యంలో ఆయన ఛాంబర్ లో ఎస్సీ ఎస్టీ నాయకులందరూ మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ చారిత్రాత్మకమై నటువంటి రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ కు అదనపు కమిషనర్ గా రావడం అదృష్టంగా భావిస్తూ పదవిలో ఉన్నంత కాలం రాజమండ్రిలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల ప్రజలందరికీ శక్తి వంచన లేకుండా ప్రజల అవసరాలను తీరుస్తూ.. అభివృద్ధి చేస్తానని మాట్లాడారు. అదనపు కమిషనర్ ను అసోసియేషన్ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో అభినం దించారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ డైరెక్టర్ అమృత్ మున్సిపల్ కార్పొరేషన్ పాడి రామారావు,తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్,దారా ఏసురత్నం, సిద్ధగిరి,మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ కోరుకొండ మురళీకృష్ణ,జంగం సుబ్బారావు,మెల్లిమి సత్యనారాయణ,కే చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తులను గెలిపించండి

**- 50 వార్డు ఎన్నికల ప్రచారంలో కాశి నవీన్ కుమార్**

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రులను నియోజకవర్గం కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం ను గెలుపు కోసం 50వ వార్డు టీడీపీ ఇంచార్జ్ మరుకుర్తి రవియాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ పాల్గొని కూటమి ప్రభుత్వ హయాంలో సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు మద్దతుగా కూటమి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. విద్యావంతులకు మరింత మేలు చేసేందుకు కూటమి పార్టీలు బలపరిచిన పేరాబత్తుల రాజశేఖర్కు తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని స్థానిక ఉపాధ్యాయులను, పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దేవుడు ఒక్కడే అన్న సత్యాన్ని చాటిన రామకృష్ణ పరమహంస ఆదర్శప్రాయులు

రామకృష్ణ పరమహంస మార్గం ఆచరణీయం
స్వర్ణాంధ్రలో ఘనంగా రామకృష్ణ పరమహంస జయంతి వేడుకలు
చిరు వ్యాపారుల నీడ కోసం గొడుగులు పంపిణి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మిక మత గురువు రామకృష్ణ పరమహంస జయంతి వేడుకలను స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తొలుత రామకృష్ణ పరమహంస చిత్రపటానికి స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు అనుప్ జైన్ తో కలిపి పూలమాలను వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లా డుతూ కలకత్తాలోని రామకృష్ణ మఠం సంద ర్శించిన తర్వాత తాను భావోద్వేగానికి గురయ్యానని తనలో సేవాభావం మరింత పెరగడానికి రామకృష్ణ పరమహంస స్వామి వివేకానంద రచనలు ప్రధానంగా నిలిచాయన్నారు.ప్రపంచానికి మత సామరస్యాన్ని ప్రబోధించి ,మార్గాలు ఎన్నైనా గమ్యం ఒకటే అని చాటడం ద్వారా దేవుడు ఒక్కడే అన్న సత్యాన్ని చాటిన రామకృష్ణ పరమహంస ఆదర్శ ప్రాయులన్నారు.గొప్ప ప్రబోధకుడు, ఆధ్యాత్మికవేత్త





ప్రపంచాన్ని తన ప్రసంగాల ద్వారా అలరించిన స్వామి వివేకానంద లాంటి శిష్యుణ్ణి అందించిన రామకృష్ణ పరమహంస ఎప్పటికీ చిరస్మరణీయులు అన్నారు.ప్రపంచవ్యాప్తంగా రామకృష్ణ మఠం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని రాంబాబు ప్రసంశించారు.ఈ సందర్భంగా చిరు వ్యాపారాలు చేసుకునే వారికి నీడ కోసం గొడుగులు అందించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, హరి ప్రసాద్, ధనలక్ష్మి, కొండలరావు, మీరా కుమారి, శేఖర్, శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ పోటీల విజేతలకు బహుమతి ప్రదానం

**- బెస్ట్ ఫైటర్ అవార్డు విజేతకు అభినందనలు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బొమ్మూరు శ్రీమారుతీ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీలో అంతర్ జిల్లాల కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలు ఘనంగా జరిగాయి. ఈపోటీల్లో అత్యధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎ.పి. అడ్వకేట్ క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గొందేసి శ్రీనివాసులురెడ్డి, నారాయణ విద్యా సంస్థల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ షేక్ ఆలీషా చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందచేశారు.
గెలుపొందిన వారికి స్వర్ణ,రజత,కాంస్య పత కాలతోపాటు ప్రశంసా పత్రాలు అందచేశారు.ఈ పోటీలో బెస్ట్ టీం అవార్డును రాజమండ్రికి చెందిన నారాయణ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు అందుకున్నారు.అద్భుత ప్రతిభ కనబరిచిన ఎం.భవానీ శంకర్ టీం కు బెస్ట్ ఫైటర్ అవార్డును





ముఖ్య అతిథులు అందచేసి అభినందించారు.అలాగే పోటీలు విజయవంతంగా నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్న జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.గణేష్, కార్యదర్శి ఎన్.గిరి వెంకట రమణ, కోశాధికారి ఎం.భవానీ శంకర్, సంయుక్త కార్యదర్శి బి.అపర్ణనాగ ప్రియులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.




## శ్రేయ చౌదరి
# చిక్ బ్రౌన్ దుస్తులలో స్టన్స్

శ్రేయా చౌదరి ఇన్‌స్టాగ్రామ్‌లో తన ఆకర్షణీయమైన కంటెంట్‌తో అలలు చేస్తుంది. ఆమె ఆకర్షణీయమైన ఉనికికి మరియు అభిమానులతో అనుబంధానికి ప్రసిద్ధి చెందింది. ఆమె ఇటీవలి పోస్ట్‌లు ఆమె క్రాఫ్ట్ పట్ల ఆమె కృషి మరియు అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి. శ్రేయ చౌదరి నవంబర్ 6, 1995న భారతదేశంలోని పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో జన్మించింది. నటిగా విజయవంతమైన కెరీర్‌ని నిర్మించుకుంది. బందిష్ బందిపోట్లు (2020), డియర్ మాయ (2017), మరియు ఇటీవలి కమాండో (2023) చిత్రాలలో శ్రేయ తన పాత్రలకు గుర్తింపు పొందింది. కమాండో 2023 భారతీయ హిందీ భాషా యాక్షన్ థ్రిల్లర్ సిరీస్. దీనికి సన్‌షైన్ పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వ ర్యంలో విపుల్ అమృత్‌లాల్ షా దర్శకత్వం వహించారు. ఈ సిరీస్ కమాండో ఫ్రాంచైజీ యొక్క స్పిన్-ఆఫ్. ఇందులో ప్రేమ్ పారిజా, అదా శర్మ, వైభవ్ తత్త్వవాడి మరియు శ్రేయా చౌదరితో సహా ప్రతిభావంతులైన తారాగణం ఉంది. ఈ కార్యక్రమం ఆగస్టు 11, 2023న డిస్నీ హాట్‌స్టార్‌లో ప్రదర్శించబడింది. శ్రేయా చౌదరి బోల్డ్ బ్రౌన్ దుస్తులలో అబ్బురపరిచింది, అది ఆమె గంభీరమైన మరియు సొగసైన ప్రకంపనలను సంపూర్ణంగా క్యాప్చర్ చేస్తుంది, ఆమె రూపానికి అధిక ఫ్యాషన్‌ని జోడిస్తుంది. ప్రతిభావంతులైన తీయబడిన ఫోటోషూట్, శ్రేయ యొక్క అద్భుతమైన అందం మరియు ఆత్మవిశ్వాసం ఉనికిని హైలైట్ చేస్తుంది. శైలిలో రూపొందించబడిన, సమిష్టి ఆమె చైతన్యవంతమైన వ్యక్తిత్వానికి, అప్రయత్నంగా హుందాతనం మరియు శక్తిని వెదజల్లుతుంది. అద్భుతమైన ఆభరణాలు గ్లామ్ యొక్క అదనపు పొరను జోడిస్తుంది, అయితే యొక్క అలంకరణ శ్రేయ యొక్క సహజ సౌందర్యాన్ని పెంచుతుంది. ఆమెకు మచ్చలేని మరియు ప్రకాశ వంతమైన మెరుపును ఇస్తుంది. హెయిర్‌స్టైలింగ్ మొత్తం రూపాన్ని పూరిస్తుంది. కలిసి, శ్రేయ ఫ్యాషన్ సెన్స్ ప్రదర్శించే ఆకర్షణీయమైన సంపాదకీయాన్ని సృష్టించారు.

సినీ వాయిస్ CINEMA

# రాజా సాబ్.. మళ్లీ లేటేనా?



ప్రభాస్ నటిస్తున్న హారర్ కామెడీ :ది రాజా సాబ్' సినిమా గురించి ఊహించని లీక్స్ వెలుగులోకి వస్తున్నాయి. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా మొదట ఏప్రిల్ 10న విడుదల కావాల్సి ఉండగా, ఆ తర్వాత మేకర్స్ కొత్త తేదీ కోసం వెతుకుతున్నట్లు తెలుస్తోంది. ఇక లేటెస్ట్ గా అందుతున్న సమాచారం ప్రకారం, సినిమా మరోసారి వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. షూటింగ్ దాదాపు పూర్తయిందని మేకర్స్ ప్రకటించినప్పటికీ, సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఇంకా ఫినిష్ కాలేదట. ముఖ్యంగా విజువల్ ఎఫెక్ట్స్ పనిలో జాప్యం జరుగుతుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. హారర్ జానర్ కావడం, గ్రాఫిక్స్ కీలక పాత్ర పోషించే సినిమా కావడంతో, విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో ఎలాంటి రాజీ పడకుండా మేకర్స్ అత్యున్నత ప్రమాణాలు పాటించాలని చూస్తున్నారు. సాధారణంగా మారుతి తన సినిమాలను జెట్ స్పీడ్‌లోనే అనుకున్న ప్లాన్ ప్రకారం ఫినిష్ చేస్తాడు. కానీ ఈసారి ప్రభాస్ సినిమా కావడంతో అతను కూడా సుకుమార్, రాజమౌళి తరహాలోనే ఆలోచించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే, ముందుగా అనుకున్న ఏప్రిల్ 10 విడుదల డేట్‌ను మార్చాలని నిర్ణయించుకున్నారని తెలుస్తోంది.

# మదరాసి ఎవరి ఫేట్ మారుస్తుంది..?



కోలీవుడ్ హీరో శివ కార్తికేయన్ సినిమా సినిమాకు తన రేంజ్ పెంచుకుంటూ వస్తున్నాడు. అమరన్ సినిమాతో కెరీర్‌లో 300 కోట్ల హైయ్యెస్ట్ కలెక్షన్స్‌తో తన బాక్సాఫీస్ స్టామినా ఇదని ప్రూవ్ చేశాడు. ఒక సాధారణ వీజేగా కెరీర్ మొదలు పెట్టిన శివ కార్తికేయన్ సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ వచ్చి ఆ క్రేజ్‌తో మంచి అవకాశాలు అందుకున్నాడు. హీరోగా సినిమాలు చేస్తున్నప్పటి నుంచి ఒక దానికి మించి మరొకటి అనిపించేలా సినిమాలు చేస్తున్నాడు శివ కార్తికేయన్. ఇక తన మార్క్ నటనతో ఆకట్టుకుంటూ వచ్చిన ఈ హీరో కెరీర్ ప్లానింగ్‌తో నెక్స్ట్ లెవెల్ అనిపిస్తున్నాడు. ప్రస్తుతం శివ కార్తికేయన్ స్టార్ డైరెక్టర్ మురుగదాస్‌తో మదరాసి సినిమా చేస్తున్నాడు. ఆ సినిమాకు సంబందించిన ఫస్ట్ లుక్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్ చూస్తే కచ్చితంగా శివ కార్తికేయన్ ఇమేజ్ పెంచే సినిమాగా ఇది అవుతుందని అనిపిస్తుంది. ఇప్పుడంటే ఫాం కోల్పోయాడు కానీ ఒకప్పుడు పాన్ ఇండియా డైరెక్టర్‌గా మురుగదాస్ అదరగొట్టాడు. అలాంటి డైరెక్టర్ కొన్ని ఫ్లాపులు పడగా ఇప్పుడు శివ కార్తికేయన్ తో సినిమా చేస్తున్నాడు. శివ కార్తికేయన్ సినిమాతో తిరిగి ఫాంలోకి రావాలని చూస్తున్నాడు మురుగదాస్.

క్రీడా వాయిస్

# తేలిపోయిన ముంబై బౌలర్లు..



ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీ 2024-25లో భాగంగా విదర్భతో జరుగుతున్న సెమీఫైనల్లో ముంబై బౌలర్లు తేలిపోయారు. సోమవారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన విదర్భ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 88 ఓవర్లలో 5 వికెట్లకు 308 పరుగులు చేసింది. ధ్రువ్ షోరే(109 బంతుల్లో 9 ఫోర్లతో 74), డానిష్ మలెవర్(157 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 79) తృటిలో శతకాలు చేజార్చుకోగా.. కరుణ్ నాయర్(70 బంతుల్లో 6 ఫోర్లతో 45), యశ్ రాథోడ్(86 బంతుల్లో 6 ఫోర్లతో 47 బ్యాటింగ్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. యశ్ రాథోడ్‌తో పాటు కెప్టెన్ అక్షయ్ వాడ్కర్(13 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. ముంబై బౌలర్లలో షామ్స్ ములాని(2/44), శివమ్ దూబే రెండేసి వికెట్లు తీయగా.. రోస్టన్ డైస్ ఓ వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన విదర్భ బ్యాటింగ్ ఎంచుకోగా.. ఆ జట్టుకు శుభారంభం దక్కలేదు. ఆరంభంలోనే ఓపెనర్ అథర్వ టైడ్(4)ను రోస్టన్ డైస్ ఔట్ చేశాడు. క్రీజులోకి వచ్చిన పార్థ్ రేఖడే(23)తో కలిసి ధ్రువ్ షోరే ఇన్నింగ్స్‌ను నడిపించాడు. క్రీజులో సెట్ అయిన ఈ జోడీని శివమ్ దూబే విడదీసాడు. పార్థ్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. డానిష్ మలెవర్ బ్యాటింగ్‌కు రాగా.. ధ్రువ్ షోర్ తన నిలకడను కొనసాగించాడు. ఈ ఇద్దరూ ఆచితూచి ఆడి మూడో వికెట్‌కు 51 పరుగులు జోడించారు. సెంచరీ దిశగా సాగిన ధ్రువ్ షోరేను షామ్స్ ములాని ఔట్ చేశాడు. దాంతో కరుణ్ నాయర్ బ్యాటింగ్‌కు రాగా.. డానిష్ మలెవర్ తన జోరును కొనసాగించాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న అతను దూకుడుగా ఆడాడు. మరోవైపు కరణ్ నాయర్ కూడా వేగంగా పరుగులు చేయడంతో విదర్భ స్కోర్ బోర్డు పరుగెత్తింది. హాఫ్ సెంచరీ ముంగిట కరుణ్ నాయర్‌ను శివమ్ దూబే పెవిలియన్ చేర్చడంతో నాలుగో వికెట్‌కు నమోదైన 78 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. యశ్ రాథోడ్ క్రీజులోకి రాగా.. డానిష్ తన బ్యాటింగ్‌ను కొనసాగించాడు.

# టాప్-5 వరల్డ్ బెస్ట్ వన్డే బ్యాటర్స్.. రోహిత్ శర్మకు నో ఛాన్స్ !



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రారంభానికి ముందు టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్.. తన హయాంలో ఆడిన ఆటగాళ్లలో నుంచి టాప్-5 వన్డే బ్యాటర్లను ఎంపిక చేశాడు. ఇందులో భారత్ నుంచి ఇద్దరు ప్లేయర్లకు అవకాశం ఇచ్చిన సెహ్వాగ్.. ఇతర జట్ల నుంచి మరో ఇద్దరు ప్లేయర్లను తీసుకున్నాడు. వన్డే ఫార్మాట్‌లో అత్యుత్తమ బ్యాటర్ విరాట్ కోహ్లీ అని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్‌ను రెండో అత్యుత్తమ వన్డే ప్లేయర్‌గా పేర్కొన్న సెహ్వాగ్.. పాకిస్థాన్ మాజీ కెప్టెన్ ఇంజమామ్ ఉల్ హక్‌ను మూడో అత్యుత్తమ వన్డే బ్యాటర్‌గా ఎంపిక చేశాడు. సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్‌ను నాలుగో బెస్ట్ బ్యాటర్‌గా ఎంపిక చేసిన సెహ్వాగ్.. వెస్టిండీస్ దిగ్గజం, యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్‌ను ఐదో అత్యుత్తమ వన్డే ఆటగాడిగా ప్రకటించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఓ క్రీడా ఛానెల్‌తో మాట్లాడిన సెహ్వాగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.రోహిత్ శర్మను పట్టించుకోని సెహ్వాగ్.. ఆశ్చర్యకరమైన విషయం ఏంటేంటే.. వన్డే ఫార్మాట్‌లోనే అత్యధిక డబుల్ సెంచరీలు నమోదు చేసిన రోహిత్ శర్మ పేరును సెహ్వాగ్ విస్మరించాడు. మూడు డుబుల్ సెంచరీలు నమోదు చేసిన రోహిత్ శర్మను మూడో అత్యుత్తమ బ్యాటర్‌గా పేర్కొనాల్సిందని అతని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. గేల్, ఏబీ డివిలియర్స్, ఇంజమామ్ ఉల్ హక్ కంటే రోహిత్ శర్మ ఎంతో మెరుగైన బ్యాటరన్ అని అభిప్రాయపడుతున్నారు. సెహ్వాగ్ ఎంపిక చేసిన టాప్-5 వన్డే బ్యాటర్లకు ఈ ఫార్మాట్‌లో మెరుగైన గణంకాలు ఉన్నాయి. సచిన్ టెండూల్కర్ 463 వన్డేల్లో 18,426 పరుగులతో టాప్ స్కోరర్‌గా కొనసాగుతుండగా.. విరాట్ కోహ్లీ 50 శతకాలతో ఈ ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అఅతను 297 ఇన్నింగ్స్‌ల్లో 13,963 పరుగులు చేశాడు. ఇంజమామ్ ఉల్ హక్ 378 మ్యాచ్‌ల్లో 11,739 పరుగులు చేయగా..ఏబీ డివిలియర్స్ 50 సగటుతో పాటు 100 ప్లస్ స్ట్రైక్‌రేట్ కలిగి ఉన్నాడు. అతను 228 వన్డేల్లో 53.50 సగటు..101.09 స్ట్రైక్‌రేట్‌తో 9577 పరుగులు చేశాడు. క్రిస్ గేల్ 10,480 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ 260 వన్డే ఇన్నింగ్స్‌ల్లో 49.05 సగటుతో 10988 పరుగులు చేశాడు. అయినా అతని పేరును సెహ్వాగ్ ప్రస్తావించకపోవడం అతని అభిమానులకు ఆగ్రహం తెప్పిస్తోంది.

# ఆర్‌సీబీ వర్సెస్ ముంబై మధ్య ఒకే ఒక్క మ్యాచ్



భారత అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2025 సీజన్‌కు కౌంట్ డౌన్ మొదలైంది. మరో నెల రోజుల్లో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. మార్చి 22 నుంచి మే 25 వరకు ఈ ధనాధన్ లీగ్ జరగనుంది. ఐపీఎల్ 2025 సీజన్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను బీసీసీఐ ప్రకటించింది. మొత్తం 65 రోజుల పాటు 74 మ్యాచ్‌లు.. అభిమానుల్ని అలరించనున్నాయి. ఐకానిక్ ఈడెన్ గార్డెన్ మైదానం వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మధ్య జరిగే తొలి మ్యాచ్‌తో ఈ సీజన్‌కు తెరలేవనుంది. అయితే ఈ షెడ్యూల్ ప్రకారం కొన్ని జట్ల మధ్య రెండేసి మ్యాచ్‌లు జరగనుండగా.. మరికొన్ని జట్ల మధ్య ఒక్కో లీగ్ మ్యాచ్ మాత్రమే జరగనుంది. ముఖ్యంగా అత్యంత అభిమాన గణాన్ని సొంతం చేసుకున్న ముంబై ఇండియన్స్, ఆర్‌సీబీ, కేకేఆర్ మధ్య ఒక్కో మ్యాచ్ మాత్రమే జరగనుండటం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఆర్‌సీబీ, సీఎస్‌కేలు కూడా ఒక్కోసారి మాత్రమే తలపడనున్నాయి. ఈ రెండు మ్యాచ్‌లు కూడా సన్‌రైజర్స్ హోమ్ గ్రౌండ్‌లో కాకుండా ప్రత్యర్థి టీమ్‌లో ఉండటం అభిమానులకు మింగుడు పడటం లేదు. తమ అభిమాన ఆటగాళ్లు అయిన ధోనీ, కోహ్లీలను చూడలేమా? అని హైదరాబాద్ ఫ్యాన్స్ ఆందోళనకు గురవుతున్నారు. అసలు ఎందుకు ఇలా కొన్ని జట్ల మధ్యే ఒక్కో మ్యాచ్.. మరికొన్ని జట్ల మధ్య రెండు మ్యాచ్‌లను షెడ్యూల్ చేశారనేది తెలుసుకుందాం. ఐపీఎల్ 2022 సీజన్‌లో కొత్తగా గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ వచ్చి చేరడంతో మ్యాచ్‌ల సంఖ్య పెరిగింది. ఈ 74 మ్యాచ్‌లను డబుల్ రౌండ్ రాబిన్ పద్ధతిలో బీసీసీఐ నిర్వహిస్తోంది. ఇందు కోసం 10 జట్లను బీసీసీఐ రెండు గ్రూపులుగా విభజించింది. ఐపీఎల్ టైటిళ్ల సంఖ్య, ఎన్నిసార్లు ఫైనల్‌కు చేరిందనే విషయం ఆధారంగా 10 జట్లకు సీడింగ్ ర్యాంకుల కేటాయించి రెండు గ్రూపులుగా విభజించారు.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
కెరీర్ వాయిస్
క్రీడా వాయిస్
హెల్త్ వాయిస్
కిడ్స్ వాయిస్
కిసాన్ వాయిస్
సక్సెస్ వాయిస్
తీర్పు వాయిస్
వనిత వాయిస్
విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com